
ఆంధ్రజ్యోతి

****

ANDHRAJYOTHY



నల్లగొండ

5

సోమవారం 20 జనవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.139	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0 | కనిష్ఠం 16.4





మునిసిపాలిటీల్లోనూ
ప్రత్యేకాధికారులే!

- ఈ నెల 26తో ముగియనున్న పాలకవర్గాల గడువు
- నకిరేకల్‌కు మాత్రం 2026 మే నెల వరకు
- రాష్ట్రంలో అధికార మార్పిడితో జోరుగా సాగిన కుర్చీలాట
- అసెంబ్లీకి ముందు బీఆర్ఎస్, ఆ తర్వాత కాంగ్రెస్ వశమైన పుర పీఠాలు
- అవిశ్వాసాల తర్వాత ఎన్నికైన చైర్మన్లలో నైరాశ్యం
- పర్సన్ ఇన్‌చార్జీలుగా బాధ్యతలు ఇస్తారనే ఆశాభావం

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): మునిసిపాలిటీల్లో ఈనెల 27 నుంచి ప్రత్యేకాధికారుల పాలన అమలులోకి రానున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. పుర పాలక వర్గాల గడువు ఈ నెల 26తో ముగియనుంది. దీంతో ఆలోగా ప్రభుత్వం జీవో విడుదల చేస్తుందని అంతా భావిస్తున్నారు. గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో ఇప్పటికే ప్రత్యేకాధిరుల పాలన సాగుతుండగా, అదే రీతిలో మునిసిపల్ పాలకవర్గాల గడువు ముగిశాక ప్రత్యేకాధికారులను నియమించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే స్థానిక ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో మునిసిపాలిటీలకు సైతం మూడు, నాలుగు మాసాల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయని, ఈ కొద్దికాలానికి మునిసిపల్ చైర్మన్లకే పర్సన్‌ఇన్‌చార్జిలుగా అవకాశం కల్పిస్తారని కొందరు చైర్మన్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీపర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన వచ్చాక ప్రత్యేకాధికారుల పాలనా? లేక పర్సన్‌ఇన్‌చార్జిల నియామకమా? అనే విషయంపై తుది నిర్ణయం తీసుకొని, ఈనెల 26 సాయంత్రంలోగా జీవో విడుదల చేస్తారని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 19 మునిసిపాలిటీలకు ఈనెల 26తో 18 పుర పాలకవర్గాల గడువు ముగుస్తుండగా, నకిరేకల్ మునిసిపాలిటీలో మాత్రం 2026 మే 8 వరకు గడువు ఉంది. దీంతో ఆ ఒక్క మునిసిపాలిటీలో అప్పటి వరకు పాలక వర్గమే కొనసాగనుంది.

కాంగ్రెస్ వచ్చాక మునిసిపాలిటీల్లో మారిన సీన్

ఉమ్మడి జిల్లాలోని 19 మునిసిపాలిటీల్లో 2023 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేంతవరకు అన్ని పాలక వర్గాలు బీఆర్ఎస్ చేతిలోనే ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక ఎన్నికలు జరగకముందే దేవరకొండ, చిట్యాల, హుజూర్‌నగర్, చౌటుప్పల్, యాదగిరిగుట్ట మునిసిపల్ చైర్మన్లు, మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత అవిశ్వాస తీర్మానాలతో సూర్యాపేట, ఆలేరు మునిసిపాలిటీలను బీఆర్ఎస్ నిలబెట్టుకోగా, నల్లగొండ, హాలియా, నందికొండ, కోదాడ, నేరేడుచర్ల, తిరుమలగిరి, మోత్కూరు, భువనగిరి, నకిరేకల్ మునిసిపాలిటీల్లో అవిశ్వాసాల ద్వారా చైర్మన్ పీఠాలను కాంగ్రెస్ కైవసం చేసుకొంది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, ఆయన వర్గీయులైన కౌన్సిలర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. భూదాన్‌పోచంపల్లి, చండూరులో మాత్రమే అవిశ్వాసం ప్రస్తావన రాలేదు. చండూరు మునిసిపల్ పాలకవర్గం ఏర్పాటైనప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్‌పర్సన్ ఎన్నికవగా, ఉప ఎన్నిక సందర్భంలో ఆమె మెజార్టీ కౌన్సిలర్లతో కలిసి

మిగతా 6వ పేజీలో...

మునిసిపాలిటీ	ప్రస్తుత చైర్మన్/చైర్‌పర్సన్	పార్టీ	పదవీకాలం
నల్లగొండ	బుర్రి శ్రీనివాస్‌రెడ్డి	కాంగ్రెస్	11నెల 21రోజులు
మిర్యాలగూడ	తిరునగరు భార్గవ్	కాంగ్రెస్	5 ఏళ్లు
దేవరకొండ	ఆలంపల్లి నరసింహ	కాంగ్రెస్	5 ఏళ్లు
నందికొండ	తిరుమలకొండ అన్నపూర్ణ	కాంగ్రెస్	11.16నెలలు
హాలియా	ఎడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి	కాంగ్రెస్	10.19నెలలు
చిట్యాల	కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	5 ఏళ్లు
నకిరేకల్	చౌగాని రజితశ్రీనివాస్	కాంగ్రెస్	-----
చండూరు	తోకల చంద్రకళ	బీఆర్ఎస్	5 ఏళ్లు
హుజూర్‌నగర్	గెల్లి అర్చన రవి	కాంగ్రెస్	5 ఏళ్లు
కోదాడ	సామినేని ప్రమీల	కాంగ్రెస్	11.27నెలలు
సూర్యాపేట	పెరుమాళ్ల అన్నపూర్ణ	బీఆర్ఎస్	5 ఏళ్లు
తిరుమలగిరి	శాగంటి అనసూయ	కాంగ్రెస్	9.20 నెలలు
నేరేడుచర్ల	బచ్చలకూరి ప్రకాష్	కాంగ్రెస్	11.14 నెలలు
భువనగిరి	పోతంశెట్టి వెంకటేశ్వర్లు	కాంగ్రెస్	10.28 నెలలు
ఆలేరు	వస్పరి శంకరయ్య	బీఆర్ఎస్	5 ఏళ్లు
మోత్కూరు	గుర్రం కవితా నరసింహారెడ్డి	కాంగ్రెస్	9.20 నెలలు
యాదగిరిగుట్ట	ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్	కాంగ్రెస్	5 ఏళ్లు
చౌటుప్పల్	వెన్‌రెడ్డి రాజు	కాంగ్రెస్	5 ఏళ్లు
పోచంపల్లి	చిట్టిపోలు విజయలక్ష్మి	బీఆర్ఎస్	5 ఏళ్లు

పట్టణాల్లే...
.. ఉంటున్నారు

- పట్టణ ప్రణాళిక విభాగంలో వేధిస్తోన్న సిబ్బంది కొరత
- ఒక్కో ప్రణాళికా అధికారికి రెండు మూడు మునిసిపాలిటీల బాధ్యతలు



చిట్యాల మునిసిపల్ కార్యాలయం

మునిసిపల్ ఆదాయానికి ప్రధాన వనరుల్లో ఒకటైన పట్టణ ప్రణాళిక విభాగానికి ఫుల్ చార్జి అధికారులెవరూ లేరు. దీంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో భవన నిర్మాణాలు గాడి తప్పుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఆ విభాగం ముఖ్యులకు ముడుపులు ఇస్తేనే అనుమతులు వస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. అయితే ఈ వైఖరికి ప్రధాన కారణం ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడమేనని మరికొందరు అంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మునిసిపాలిటీల్లో అక్రమ భవన నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుంటూ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలోనే దుకాణాలు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ భవనానికి సెట్‌బ్యాక్ ఉండాల్సినప్పటికీ సెట్‌బ్యాక్ వదలకుండానే పెద్దఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారు. ఫలితంగా వాహనాదారులకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. పట్టించుకోవాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు దృష్టిసారించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

●6లో..

ప్రవక్త బోధనలు ఆచరించాలి

- ముస్లిం మత గురువుల పిలుపు ● ముగిసిన ఆధ్యాత్మిక సదస్సు



సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ముస్లిం మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరించాలని ముస్లిం మత గురువులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డు ఈద్గా ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ముస్లింల ఆధ్యాత్మిక సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు సందర్భంగా మత గురువులు, మౌలానాలు, మహ్మద్ ప్రవక్త బోధనలు, ఖురాన్ పఠనం వంటి అంశాలపై ప్రసంగించారు. ప్రతీ ముస్లిం మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరించాలని, ఖురాన్‌ను తప్పనిసరిగా చదవాలన్నారు. దువ్వాకు దూరంగా ఉండే యువతలో చైతన్యం తీసుకొచ్చి భక్తి మార్గంవైపు పయనించేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సామూహికంగా నమాజ్ చేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులు, ఉలేమా, మౌలానాలను సన్మానించారు. కార్యక్రమంలో మత గురువులు మౌలానా ఫారూక్, ముఫ్తీ మహ్మద్, ఖాద్రీ సైఫుల్లా, మౌలానా హరూణ్, బాయి సాలీక్ పాల్గొన్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి



సాగర్‌లో లాంచి దిగుతున్న పర్యాటకులు

నాగార్జునసాగర్, జనవరి19(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో ఆదివారం సెలవుదినం కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించేందుకు సాగర్‌కు వచ్చారు. దీంతో సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల, కొత్త వంతెన, విజయ విహార్ తదితర ప్రాంతాలల్లో పర్యాటకుల సందడి నెలకొంది. జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడు లాంచి ట్రిప్పులు నడిపినట్లు అధికారులు తెలిపారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలి

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు



డీఎస్పీ రాజశేఖర్‌రాజును సన్మానిస్తున్న నిర్వాహకులు

మిర్యాలగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో టోర్నీలు దోహదం చేస్తాయని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక క్లియో స్పోర్ట్స్ ఎరీనాలో తెలంగాణ గోల్డ్ కప్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శారీరక, మానసిక ధృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. 15 రోజుల పాటు జరిగే క్రికెట్ సంబురాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ కో ఆర్డినేటర్ కావలి వెంకన్న, బ్యాడ్మింటన్ కోచ్ మారం రామకృష్ణ, క్లియో మేనేజర్ నేతి రాహుల్, నిర్వాహకులు పోతుల నరేందర్, శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ రాజు, జవహర్ నాయక్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



సమావేశాల్లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ఈనెల 21న నల్లగొండలో జరిగే రైతు మహాధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ప్రధానంగా రైతులకు తప్పుడు వాగ్దానాలు చేసి అన్యాయం చేసిందన్నారు. రైతు రుణమాఫీ కేవలం 35శాతం మందికి మాత్రమే చేశారని, రైతు భరోసాకు అనేక ఆంక్షలు పెట్టారన్నారు. ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి రూ.12వేలు మాత్రమే ఇస్తున్నారని, రూ.15వేలు ఇస్తేనే కాంగ్రెస్ హామీ నెరవేర్చినట్టు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తోందని, ఈ నెల 21న గడియారం సెంటర్‌లో నిర్వహించే మహాధర్నాకు కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి గడియారం సెంటర్‌లో సభాస్థలిని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, కరీంపాషా, నారబోయిన భిక్షం, లోడంగి గోవర్ధన్, బోనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, మారగోని గణేష్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి : రవీంద్రకుమార్

(ఆంధ్రజ్యోతి, దేవరకొండ): నల్లగొండలో ఈ నెల 21న నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా ఎగొట్టేలా రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలు మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ 21న నల్లగొండలో రైతు మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని చెప్పారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, పార్టీ నాయకులు రాజినేని వెంకటేశ్వరరావు, లోక్యానాయక్, ముత్యపురావు, కేసాని లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ ఆస్పత్రిలో
పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు

ఎస్ఐతో పాటు నలుగురు కానిస్టేబుళ్లతో భద్రత

దేవరకొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటుచేస్తున్నట్టు సీఐ నర్సింహులు ఆదివారం తెలిపారు. ఇటీవల ఆస్పత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేయగా, రాత్రివేళలో కొందరు ఆకతాయిలు మద్యం తాగి రోగులు, తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వైద్యులు దృష్టికి తెచ్చారు. దీంతో ఆస్పత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కలెక్టర్ త్రిపాఠి ఎస్పీ శరత్‌చంద్రపవార్ దృష్టికి తీసుకెళ్లగా, దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఎస్ఐ, నలుగురు కానిస్టేబుళ్లతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. ఎవరైనా మద్యం తాగి ఆస్పత్రికి వచ్చి హంగామా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు. కాగా, దేవరకొండ ఆస్పత్రిలో ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయడంపై వైద్యులు, సిబ్బందితోపాటు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు కృషి

ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సరోత్తంరెడ్డి

నల్లగొండటౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా కృషి చేయనున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్ నిబంధనలు తెప్పించి జీహెచ్‌ఎం, ఆ పై స్థాయిలో ఉన్న మండల విద్యాధికారి, డైట్ లెక్చరర్ జూనియర్ లెక్చరర్ ఉన్నత స్థాయి పదోన్నతులు అర్హత కలిగిన ఉపాధ్యాయులందరికీ వచ్చేలా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా తపస్ ప్రయత్నం చేస్తోందని అన్నారు. గత ఎన్నికల్లో సీపీఎస్ పేరుతో గెలిచిన అభ్యర్థులు ఈ ఆరేళ్లలో దాని రద్దు కోసం చేసిన ప్రయత్నాలు శూన్యమని అన్నారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, ఉపాధ్యాయులకు రావాల్సిన జీపీఎఫ్, పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఓడీలను అనుభవిస్తూ ఉపాధ్యాయ సంక్షేమాన్ని విస్మరించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో టీపీటీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇరుగు శ్రీరామ్, బత్తిని భాస్కర్‌గౌడ్, రాష్ట్ర సహాధ్యక్షుడు అలుగుపల్లి పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

నాణ్యత, మన్నికకు మారుపేరుగా నిలవాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ● చైర్మన్ కిరణ్‌కుమార్‌తో కలిసి లలితా జ్యువెల్లరీ షోరూం ప్రారంభం





లలిత జ్యువెల్లరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ కిరణ్‌కుమార్

మిర్యాలగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): నాణ్యతకు, మన్నికకు, లలితా షోరూం బంగారు నగల మారుపేరుగా నిలవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో లలితా జ్యువెల్లరీ షోరూంను చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ కిరణ్‌కుమార్, డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు వివాహాది శుభకార్యాలకు విన్నూత డిజైన్‌లు, మన్నికైన నగలు, వజ్రాభరణాలకోసం సుదూర ప్రాంతానికి తరలివెళ్లాల్సిన పనిలేకుండా లలితా షోరూం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇతర షోరూమ్‌లలో కన్నా తక్కువ ధరకే నగలు ఇవ్వాలనే సదుద్దేశ్యంతో యాజమాన్యం షోరూంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 40 ఏళ్లుగా దక్షిణ భారతదేశంలో సేవలందిస్తూ మంచి గుర్తింపును తెచ్చుకుందన్నారు.

తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలు: కిరణ్‌కుమార్

తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను వినియోగదారులకు అందించాలనేదే లలితా జ్యువెల్లరీ ప్రధాన ఉద్దేశమని షోరూం చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు షోరూం ప్రారంభం సందర్భంగా కొన్ని ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా బంగారు నగలపై 2శాతం, వజ్రాభరణాలకు క్యారెట్‌కు రూ.6000 తగ్గింపు ఇస్తోందన్నారు. 11 నెలల ఫ్రీ అండ్ ఫెక్సీ పథకం ద్వారా వాయిదాల పథకంలో చేరి లబ్ధిపొందవచ్చునన్నారు. ఫ్రీ బుకింగ్ స్కీమ్ ద్వారా పాత నగలు ఇచ్చి 11నెలలకు కొత్త నగలు పొందవచ్చునన్నారు. మార్కెట్ కంటే తక్కువ తరుగులో బంగారు నగలు అందజేస్తామన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అన్ని వజ్రాభరణాలను ఈ-ఎఫ్ కలర్‌గ్రేడ్, వీవీఎస్ క్లారిటీతో ఉంటాయన్నారు. పేద కుటుంబంలో పుట్టిన తనకు సామాన్యుల కష్టాలు తెలుసునని, అందుకే వారికి సరైన ధరలో సరైన నగలు అందించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఇతర షోరూం ధరలతో పోల్చి చూసి వినియోగదారులు లలితా జ్యువెల్లర్స్‌లో నగలు కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఎలియాస్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు రాత పరీక్ష

నాగార్జునసాగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని మహాత్మా జ్యోతిబా రావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఆదివారం ఎన్‌సీసీ క్యాడెట్లకు ఏ సర్టిఫికెట్ కోసం రాత పరీక్షను నిర్వహించారు. నల్లగొండలో ఉన్న 12వ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ విభాగం నుంచి ఈ పరీక్షను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ పరీక్షకు పైలాన్ కాలనీలో ఉన్న డీఏవి ఉన్నత పాఠశాల, హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాల, చలకుర్తి నవోదయ విద్యాలయం నుంచి మొత్తం 155 మంది విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పరీక్షను నిర్వహించడానికి 12వ బెటాలియన్ నుంచి సుబేదార్ చామ్‌కౌర్, హవల్దార్ రాజు, ఏఎన్‌వో ఫణీంద్ర, సీటీఓఎస్‌లు వెంకటేష్, గణేష్, సింహాచలం, శ్రీవల్లిల ఉన్నారు.

పేరుకు పెద్ద మునిసిపాలిటీ

భువనగిరి టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో మొదటి మునిసిపాల్టీ భువనగిరి. కాని మునిసిపల్ ఆదాయానికి ప్రధాన వనరుల్లో ఒకటైన పట్టణ ప్రణాళిక విభాగానికి ఫుల్ చార్జి అధికారులెవరు లేరంటే అతిశయోక్తి కాదేమో. ఫలితంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో భవన నిర్మాణాలు గాడి తప్పుతున్నాయని ప్రచారం జరుగుతోంది. అంతేకాక ఆ విభాగం ముఖ్యులకు ముడుపులు ఇస్తేనే అనుమతులంటూ ఆరోపణలున్నాయి. అయితే ఈ వైఖరికి ప్రధాన కారణం ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడమే అసలు కారణమని మరి కొందరు అంటున్నారు. ఆ విభాగంలో పట్టణ ప్రణాళిక అధికారి ఇద్దరు సూపర్‌వైజర్లు, ఒకరు సీనియర్ అసిస్టెంట్, నలుగురు చైన్‌మెన్‌లు, ఒక ఆపరేటర్ విధులు నిర్వహిస్తున్నారు. మరికొన్ని ఖాళీలు ఉన్నాయి. అయితే టీపీవో వారంలో నాలుగు రోజులు బోడుప్పల్ మునిసిపాలిటీలో, టీపీఎస్ వారంలో మూడు రోజులు బండ్లగూడలో, మరో టీపీఎస్ వైటీడీఏ, ఆలేరు మునిసిపాల్టీల్లో రెండేసి రోజుల చొప్పున ఇన్‌చార్జిలుగా పని చేస్తున్నారు. దీంతో ముఖ్యులైన ఆ ముగ్గురు భువనగిరి మునిసిపాల్టీలో పని చేసేది వారానికి రెండు రోజులు మాత్రమే కాగా ముగ్గురు ఒకే రోజున కార్యాలయంలో రోజంతా అందుబాటులో ఉండటం అరుదైన ఘటనగా ఉంటున్నది. దీంతో పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే సందర్శకులకు ఏ అధికారి ఎప్పుడు కలుస్తారో.., భవన నిర్మాణ అనుమతులకు క్షేత్ర పరిశీలనకు ఎప్పుడు వస్తారో, తెలియని అయోమయ పరిస్థితి దరఖాస్తుదారులది. అలాగే అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులపై అధికారులనుంచి స్పందన కరువైందని పలువురు అంటుండగా కిందిస్థాయి సిబ్బంది హవా చూపుతున్నట్లు ఆరోపణలు. ముఖ్యంగా పట్టణ శివారు ప్రాంతాలు, నోటరీపై కొనుగోలు చేసిన స్థలాల్లో అధిక సంఖ్యలో అక్రమ నిర్మాణాలు సాగుతున్నట్లు ప్రచారం. దీంతో మునిసిపల్ ఆదాయానికి కూడా గండి పడుతోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఏడాదిన్నరగా 204 అనుమతులు

ఏడాదిన్నరగా భవన నిర్మాణాల అనుమతులకోసం యజమానులు లైసెన్స్‌డ్ ప్లానర్స్ ద్వారా టీజీ బీపాస్‌లో దరఖాస్తు చేస్తున్నారు. దరఖాస్తు చేసిన 21 రోజుల్లో అనుమతులు లేదా తిరస్కృతి చేయాల్సి ఉంటుంది. ఈమేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పట్టణ ప్రణాళికా విభాగం ముఖ్యులను ఆఫ్‌లైన్‌లో కలవాల్సి వస్తోందని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత యేడాదిన్నరగా అనుమతులకోసం 240 దరఖాస్తులు రాగా, 204కు అనుమతులు లభించగా 36 తిరస్కరణకు గురయ్యాయి. అక్రమ కట్టడాల పేరిట సుమారు 15మందికి నోటీసులు జారీకాగా గత నెల ఓ భవనాన్ని కూల్చి వేశారు. కానీ పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అనుమతులకు మించి నిర్మించిన కట్టడాలు అధికసంఖ్యలో ఉంటాయని పలువురంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రణాళిక విభాగంపై శ్రద్ధ చూపితే అక్రమ కట్టడాలు తగ్గడం, మునిసిపాల్టీకి ఆదాయం పెరగడం, నిర్మాణాల పేరిట రహదారుల ఆక్రమణ నియంత్రణలోకి వస్తాయని పట్టణవాసులు అంటున్నారు.

అక్రమ కట్టడాలను నియంత్రిస్తాం



అక్రమ కట్టడాలను నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. అనుమతుల మంజూరులో ఇబ్బందులు ఎదురైతే దరఖాస్తుదారులు నేరుగా నన్ను కలవాలి. ప్రణాళిక విభాగం పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం. అధికారులు, సిబ్బంది కొరత, డిప్యూటేషన్, ఇతర మునిసిపాల్టీల ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తుండటంతో స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారుల దృష్టికి తీసుకొచ్చాం. త్వరలో నూతన అధికారులు రానున్నారు.

రామాంజుల్‌రెడ్డి, కమిషనర్, భువనగిరి



నల్లగొండ జిల్లాకేంద్రంలో సెట్‌బ్యాక్ లేకుండా నిర్మితమవుతున్న భవంతులు

ఆంధ్రజ్యోతి పరిశీలన

పట్టణట్లే.. ఉంటున్నారు

- పలు మునిసిపాలిటీల్లో వేధిస్తోన్న సిబ్బంది కొరత
- అనుమతులు రెసిడెన్షియల్‌కు, నిర్మాణాలు కమర్షియల్
- సెల్లార్లలోనే దుకాణాల నిర్వహణ
- సెట్‌బ్యాక్ లేని నిర్మాణాలు ఎన్నో

పట్టణ ప్రణాళికా విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉన్న కొద్దిమంది పక్క మునిసిపాలిటీలకు ఇన్‌చార్జిలుగా కూడా వ్యవహరిస్తుండడంతో ఇక్కడ ఉండక, అక్కడ సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే దీన్ని ఆసరాగా చేసుకొని జిల్లాలోని చాలా మునిసిపాలిటీల్లో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు చేపడుతుండడంతో జరిమానాలు విధిస్తున్నా పట్టించుకోవడంలేదు. మరికొన్ని మునిసిపాలిటీల్లో రెసిడెన్షియల్‌కు అనుమతి తీసుకొని, కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. సెట్‌బ్యాక్‌లేని నిర్మాణాలతో వాహనాలకు పార్కింగ్ లేక రోడ్ల వెంటే వాహనాలు నిలుపుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

దేవరకొండలో సిబ్బంది కొరత

దేవరకొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ మునిసిపాలిటీలో 20 వార్డులున్నాయి. 50వేలకు పైగా జనాభా ఉండగా 8,500 నివాస గృహలున్నాయి. మునిసిపాలిటీలో పట్టణ ప్రణాళిక విభాగంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఇద్దరు ఉండాల్సి ఉండగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్‌తోపాటు మరో టౌన్ ప్లానింగ్ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. పట్టణంలో ఐదు వరకు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు సమాచారం అందడంతో వారికి నోటీసులు జారీచేశారు. అనుమతుల కోసం నమోదు చేసుకోవాల్సి ఉండగా, ఎలాంటి అనుమతుల్లేకుండా ఇళ్ల నిర్మాణం జరుపుతున్న వారికి నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అందులో ఇద్దరు ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తులు చేసుకున్నారు. దేవరకొండ పట్టణంలో ఇళ్లు నిర్మాణం జరుపుకోవాలంటే ఆన్‌లైన్‌లో మునిసిపాలిటీకి దరఖాస్తులు చేసుకోవాలి. బహుళ అంతస్తుల నిర్మాణం జరిపితే మునిసిపాలిటీతోపాటు మునిసిపల్ డైరెక్టర్ ప్లానింగ్‌కు దరఖాస్తులు చేసుకోవాలి. మునిసిపాలిటీ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం జరిపితే తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది.

పనులు నిలిపివేస్తున్నాం



దేవరకొండ మునిసిపాలిటీలో అనుమతులులేకుండా ఇళ్ల నిర్మాణం జరిపితే నిర్మాణాలు నిలిపివేసి నోటీసులు జారీ చేస్తున్నాం. అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నాకే ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటున్నాం. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది.

సుదర్శన్, మునిసిపల్ కమిషనర్, దేవరకొండ

గుట్టలో ఇన్‌చార్జి టీపీవోతో ఇక్కట్లు

యాదగిరిగుట్ట రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట మునిసిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో ఇన్‌చార్జి అధికారి ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2018లో యాదగిరిగుట్ట నూతన మునిసిపాలిటీగా ఏర్పడగా, 2019 జనవరి 26న నూతన పాలకవర్గం ఏర్పడింది. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వం టౌన్‌ప్లానింగ్ అధికారిని నియమించకపోవడంతో అందుబాటులో ఉన్న భువనగిరి టీపీవోను గుట్ట మునిసిపాలిటీకి ఇన్‌చార్జిగా నియమించింది. ఇద్దరు చైన్ సిబ్బంది ఉండాల్సి ఉండగా, గుట్టలో ఒకరు మాత్రమే ఉన్నారు. గత సంవత్సర కాలంగా ఆయా వార్డుల్లో ఇళ్ల నిర్మాణం కోసం స్థానిక ప్లానర్ వద్ద 72 ఇళ్ల దరఖాస్తులు రాగా, అందులో 61 ఇళ్లకు అనుమతులు ఇచ్చారు. వివిధ కారణాలతో 11 దరఖాస్తులను తిరస్కరించారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన రెండు ఇళ్లకు నోటీసులు ఇవ్వగా, మరోవార్డులో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తుంటే దానిని తొలగించినట్లు సంబంధిత అధికారి తెలిపారు.

డబ్బులు దండుకుంటున్నారు

మునిసిపల్ పరిధిలో ఎక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినా, కనీసం వార్డు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ప్లానర్లు కుమ్మక్కై డబ్బులు దండుకుంటున్నారు. అక్రమంగా వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి.

దండెబోయిన అనిల్, కౌన్సిలర్, 9వ వార్డు

అక్రమాలకు పాల్పడితే చర్యలు



గుట్ట మునిసిపల్ పరిధిలోని ఇళ్ల నిర్మాణాల విషయంలో మా కార్యాలయ సిబ్బంది ఎవరైన అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దు.

అజయ్‌కుమార్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్, యాదగిరిగుట్ట

'నందికొండ'లో పట్టణ ప్రణాళిక లేదు



నాగార్జునసాగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నందికొండ మునిసిపాలిటీ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా ఏర్పాటైంది. గత ప్రభుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమే నాగార్జున సాగర్‌ను నందికొండ మునిసిపాలిటీగా ఏర్పాటు చేసిందన్న విమర్శలున్నాయి. మునిసిపాలిటీ ఏర్పాటు కావాలంటే కనీసం అది గ్రామపంచాయతీ అయినా అయ్యి ఉండాలి. కానీ నందికొండ మాత్రం పూర్తిగా సాగర్ ప్రాజెక్టు పరిధిలో ఉంది. ఇక్కడ రెండు కాలనీల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు నివాస గృహాలు 6000 వరకు ఉంటాయి. జనాభా ప్రస్తుతం 15వేలు మాత్రమే. 2018లో నందికొండ మునిసిపాలిటీగా ఏర్పాటైంది. ఆరు దశాబ్ధాల తర్వాత 2020 జనవరి 26న మొదటిసారి స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. మునిసిపాలిటీకి ఎన్నికలు జరిగి 12మంది కౌన్సిలర్లను ఎన్నుకున్నప్పటికీ అభివృద్ధికి నిధులు మాత్రం ప్రభుత్వం నుంచే వచ్చేవి. ఎందుకంటే ఇక్కడ ఇంటి పన్ను, ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్‌లు ఇవ్వడానికి దూకాణాల సముదాయాలు లేవు. ఈ ఐదేళ్లుగా ప్రభుత్వ నిధులతోనే నెట్టుకొస్తున్నారు. పట్టణ ప్రణాళిక కోసం సిబ్బందే లేరు. టౌన్ ప్లానింగ్ అధికారి మిర్యాలగూడ మునిసిపాలిటీ నుంచి వారానికి ఒకసారి వచ్చి వెళతారు నందికొండలోని భూములన్నీ ఎన్నెస్పీ ఆధీనంలో ఉంటాయి. దీంతో ఇక్కడ భవన నిర్మాణాలు చేపట్టాలంటే ఎన్నెస్పీ అనుమతి తీసుకోవాలి.

నీలగిరిలో అక్రమ అంతస్థులు

● అనుమతులు రెసిడెన్షియల్, నిర్మాణాలు కమర్షియల్

రామగిరి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలో భవన నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుంటూ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలోనే దుకాణాలు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ భవనానికి సెట్‌బ్యాక్ ఉండాల్సినప్పటికీ సెట్‌బ్యాక్ వదలకుండానే పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నాయి. ఫలితంగా వాహనాదారులకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. పట్టించుకోవాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడం మూలంగానే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

మునిసిపల్ ఆదాయానికి గండి

నల్లగొండ పట్టణంలో కొంతకాలంగా కొంతమంది భవన యజమానులు మునిసిపాలిటీ నుంచి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపడుతుండడంతో మునిసిపల్‌కు రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. ఈ నిర్మాణాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నా మిన్నకుంట ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధానంగా దేవరకొండ రోడ్డులో, హైదరాబాద్‌రోడ్డులో జరిగిన నిర్మాణాల్లో 90శాతం రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రకాశంబజార్, పాతబస్తీ, డాక్టర్స్ కాలనీల్లో సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు పెద్దఎత్తున జరగడంతో రోడ్డు ఆక్రమణకు గురవుతోంది. అంతేకాకుండా ఆయా దుకాణాలకు, ఆస్పత్రులకు వచ్చే వాహనాదారులు పార్కింగ్‌కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

21 రోజుల్లో అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది

భవన నిర్మాణానికి ఆయా యజమానులు టీఎస్‌బీపాస్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ యజమానులు మాత్రం వాటి వివరాలు తెలియకపోవడంతో మునిసిపల్ లైసెన్స్‌డ్ సర్వేయర్‌ను ఆశ్రయిస్తున్నారు. లైసెన్స్ సర్వేయర్లు టీఎస్‌బీపాస్ సైట్‌లో దరఖాస్తు చేస్తున్నారు. వీటిని పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. దరఖాస్తులు చేసుకునే విధంగా క్షేత్రస్థాయిలో ఉంటే 21 రోజుల్లో అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఏదైనా లోపం ఉంటే ఆయా దరఖాస్తులను తిరస్కరించి వాటిలో ఉన్న లోపాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. కాని అధికారులు నామమాత్రంగా ఏదో వెయ్యిలో ఒక్క దరఖాస్తును మాత్రమే తిరస్కరిస్తూ మిగిలిన వాటిన్నింటికీ అనుమతులు ఇచ్చేస్తున్నారు. దీనికి అంతటికి కారణం అధికారులకు, సర్వేయర్లకు లోపాయికార ఒప్పందం ద్వారా మాముళ్లు అందడమేనని ఆరోపణలు బహిరంగంగానే వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై టౌన్ ప్లానింగ్ అధికారి కుద్దూస్‌ను వివరణ కోరెందుకు ఫోన్ చేయగా ఎలాంటి స్పందన లేదు.

అక్రమ నిర్మాణదారులకు నోటీసులు

కోదాడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కోదాడ మునిసిపాలిటీ పరిధిలోని 25 అక్రమ కట్టడాలను గుర్తించినట్లు టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ తెలిపారు. అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవాటికి అదనపు జరిమానాలు విధిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రణాళిక విభాగానికి ముగ్గురు సిబ్బంది అవసరం ఉండగా, ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు. అంతేకాక మునిసిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారికే ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. అంతేకాక మునిసిపల్ సిబ్బందితో లోపాయికారి ఒప్పందం చేసుకునే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. నిర్మాణాలు చేపట్టే గృహవాసులు తప్పనిసరిగా మునిసిపల్ అనుమతి పొందాలని సూచించారు.

అందుబాటులో లేకపోవడంతో..

చిట్యాల, జనవరి 19(ఆంధ్రజ్యోతి): చిట్యాల మునిసిపాలిటీలో ఇన్‌చార్జి టీపీవోతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుబాటులో లేకపోవడంతో ప్రజలు మునిసిపల్ కార్యాలయం చుట్టూ తిరగవలసివస్తుంది. ప్రస్తుతం చిట్యాలలో టీపీవోగా పనిచేస్తున్న అధికారి చౌటుప్పల్, హుజూర్‌నగర్‌లో కూడా విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది లేకపోవడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ చేయలేకపోయారు. భవన నిర్మాణ దరఖాస్తులు నెలకు ఒకటో, రెండు వస్తున్నాయని, వాటిని అత్యధికంగా 15 రోజుల్లో క్లియర్ చేస్తున్నట్లు టీపీవో తెలిపారు. మునిసిపాలిటీలోని ప్రభుత్వ స్థలాలకు జియోట్యాగ్ చేశామని, అక్రమ నిర్మాణాలు లేవని తెలిపారు.

సకాలంలో అనుమతులేవీ?

● మోత్కూరు మునిసిపాలిటీలో రెగ్యులర్ టీపీఎస్ లేక ఇబ్బందులు



మోత్కూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మోత్కూరు మునిసిపాలిటీలోని ప్రణాళిక విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. మోత్కూరు మునిసిపాలిటీకి రెగ్యులర్ టీపీఎస్ (టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్) లేరు. చెయిన్ మెన్ లేరు. దీంతో నూతన గృహ నిర్మాణదారులు సకాలంలో అనుమతులు లభించక ఇబ్బంది పడుతున్నారు. నిర్మాణాలకు అనుమతి లభించిన అనంతరం నిర్మాణాలు నిబంధనల మేరకు జరుగుతున్నాయా? లేదా? అన్నది పర్యవేక్షించడంలేదు. ఇళ్ల యజమానులు కొందరు నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం 30 అడుగులు రోడ్డు వెడల్పు ఉండాల్సి ఉండగా, కొందరు తమ భూమి అంత వరకు ఉందని రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు చేపడుతున్నా మునిసిపల్ సిబ్బంది ఇళ్ల నిర్మాణాల యజమానుల వద్ద పదో, పాతికో తీసుకుని చూసి, చూడనట్లు పోతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

2020ఆగస్టు తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన వాటికి..

పట్టణం పక్కన భూములు ఉన్న రైతులు తమ అవసరాలకోసం రెండు, మూడు గుంటలు అమ్ముకుని రిజిస్ట్రేషన్ చేస్తారు. లేఔట్లు లేకుండా 2020 ఆగస్టు తర్వాత అలా రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారికి ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతి లభించడం లేదని చెబుతున్నారు. 2020 ఆగస్టుకు ముందు ఎలా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నా అనుమతిస్తున్నారని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్లకే అనుమతి ఇవ్వడం లేదంటున్నారు. రిజిస్ట్రేషన్లు ఉన్న ప్రతీ ఒక్కరికి అనుమతివ్వాలని కోరుతున్నారు. మోత్కూరు మునిసిపాలిటీలో ఇప్పటివరకు నాలుగు అక్రమ నిర్మాణాలను గుర్తించి, వారికి నోటీసులు ఇచ్చినట్లు మునిసిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములు లేవన్నారు.

రోజుల తరబడి నిరీక్షణ

సూర్యాపేటటౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట మునిసిపాలిటీ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని వార్డుల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గత కౌన్సిల్ సమావేశాల్లో, అదేవిధంగా బహిరంగగానే కౌన్సిలర్లు ఆరోపించారు. నిధుల్లేక వార్డు అభివృద్ధికి దూరమైందని కౌన్సిలర్లు చెబుతున్నారు. గత ఐదేళ్లుగా కనీసం సీసీరోడ్డుకోసం సైతం నిధులు రాలేదని శివారు ప్రాంత బీజేపీ కౌన్సిలర్ ఇటీవల ఆరోపణలు చేశారు.

భవన నిర్మాణ దరఖాస్తుల ఆలస్యం

భవన నిర్మాణ అనుమతులకోసం రోజుల తరబడి మునిసిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని నూతన ఇళ్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఓ మహిళ అనుమతులకు రోజులు గుడుస్తుండడంతో మునిసిపల్ కార్యాలయంలో అధికారులను నిలదీసినట్లు సమాచారం. ఇదే విషయమై అధికారులను అడగ్గా, సైట్‌లో సాంకేతిక సమస్యతో ఆలస్యమైందని వివరణ ఇచ్చారు. సూర్యాపేట మునిసిపాలిటీలో 48వార్డులుండగా 35వేల భవనాలు ఉన్నాయి. అనుమతుల కోసం 100 నుంచి 150 వరకు దరఖాస్తులు వచ్చాయి. కొంతమంది గృహ యజమానులు అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నారు. ముఖ్యంగా జీ-1 అనుమతులు తీసుకొని అదనంగా మరికొన్ని అంతస్తులను నిర్మిస్తున్నారు. సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలో ఇలాంటి భవనాలు 80 నుంచి 90 వరకు ఉన్నాయి. అదేవిధంగా సెల్లార్ అనమతులు లేకుండా నిర్మిస్తూ మునిసిపల్ అదాయానికి గండికొడుతున్నారు. జాతీయ రహదారి పక్కనే షాపింగ్‌మాల్‌లో పార్కింగ్ లేకున్నా, భవనాల్లో వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. గత రెండు నెలల నుంచి పదుల సంఖ్యలో అక్రమ భవన నిర్మాణాలకు నోటీసులిచ్చారు. అయినప్పటికీ నిర్మాణాలు ఆగడంలేదు.

మునిసిపాలిటీల్లోనూ

ప్రత్యేకాధికారులే!

(5వ పేజీ తరువాయి)

బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో సూర్యాపేట, చండూరు, భూదాన్‌పోచంపల్లి మాత్రమే బీఆర్ఎస్ చేతిలో ఉండగా, మిగిలిన 16 మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ నేతలే చైర్మన్లుగా కొనసాగుతున్నారు.

మూన్నాళ్ల మురిపమేనా..

ఉమ్మడి జిల్లాలో అవిశ్వాస తీర్మానాల ద్వారా బీఆర్ఎస్ నేతలను గద్దెదించిన మునిసిపాలిటీల్లో చైర్‌పర్సన్లకు పదవీయోగం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. అవిశ్వాసం ద్వారా తొమ్మిది మునిసిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, కొత్త చైర్మన్లు కొలువుదీరారు. అయితే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పటి నుంచి చైర్మన్‌గా ఎన్నికయ్యేంతవరకు కౌన్సిలర్లతో క్యాంపులు నిర్వహించడం మొదలు, ఎన్నికరోజు ఓటేసేంతవరకు కొత్త చైర్మన్లు భారీగా ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి నిధులొస్తాయని, పనులు చేయించుకోవచ్చనే ధీమాతో ఖర్చుకు వెనకాడకుండా చైర్మన్, చైర్‌పర్సన్ పదవులు దక్కించుకున్నారు. అయితే పదవిలోకి వచ్చాక పట్టుమని 10 నెలల కాలం కూడా లేకపోవడం, చేపట్టిన పనులు కూడా అసంపూర్తిగా ఉండడం, వార్డుల వారీగా పనులను ఇతర నాయకుల పర్యవేక్షణకు అప్పగించాల్సి రావడం, కొన్ని పనులు పూర్తయినా బిల్లులు రాకపోవడం వంటి సమస్యలతో ప్రస్తుత చైర్మన్లలో ఎక్కువ మంది మూన్నాళ్ల పదవి కోసం చేతులు కాల్చుకున్నామనే ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంటుందో? రిజర్వేషన్లు అనుకూలిస్తాయా? లేదా? అనే సందేహాలతో పాటు మళ్లీ చైర్మన్ కావాలంటే భారీగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి కనిపిస్తుండడం వారిని నిరుత్సాహానికి గురిచేస్తోంది.

నకిరేకల్ పాలకవర్గం మాత్రం 2026 వరకు

కోర్టు కేసుల నేపథ్యంలో నకిరేకల్ మునిసిపాలిటీకి ఎన్నికలు ఆలస్యంగా జరిగాయి. మునిసిపల్ ఏర్పాటుకు కోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో 2021, ఏప్రిల్‌లో ఎన్నికలు జరగ్గా, పాలకవర్గం 2021, మే 9న కొలువుదీరింది. ఆ సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన రాచకొండ శ్రీనివాస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత ఆగస్టులో ఆయనపై అవిశ్వాసం పెట్టి గద్దెదించారు. అనంతరం 2024, అక్టోబరు 3న కాంగ్రెస్‌కు చెందిన చౌగాని రజిత శ్రీనివాస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఈ పాలకవర్గం ఆలస్యంగా ఏర్పాటవడంతో 2026, మే 8వరకు పదవీకాలం ఉండనుంది. ఉమ్మడి జిల్లాలో 26 జనవరి తర్వాత అన్ని స్థానిక సంస్థల్లో కేవలం నకిరేకల్ మునిసిపల్ పాలకవర్గం మాత్రమే పదవిలో కొనసాగనుంది.

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురంలోని మారుమూల గ్రామం అల్లందేవిచెరువు. గతంలో ఈ గ్రామం సర్వేల్ పంచాయతీ పరిధిలో ఉండేది. గత పర్యాయమే నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైంది. ఈ గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఊరు నిండా లారీలే ఉంటాయి. ప్రతి కుటుంబంలోనూ లారీ ఓనర్లుగా, డ్రైవర్లుగా, క్లీనర్లుగా ఉన్నారు. ప్రస్తుతం లారీలకు అల్లందేవిచెరువు కేరాఫ్‌అడ్రస్‌గా మారింది.

(ఆంధ్రజ్యోతి-సంస్థాన్‌నారాయణపురం)

ఊరు నిండా లారీలే

● ప్రతీ ఇంటి నుంచి లారీ ఓనర్, డ్రైవర్, క్లీనర్లే ● లారీలకు కేరాఫ్ అడ్రస్‌గా అల్లందేవిచెరువు ● సుమారు 200 లారీలు




అల్లందేవి చెరువులో లారీలు

సంస్థాన్‌నారాయణపురం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామం రవాణా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. లారీలకు ప్రస్తుతం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఏదో ఒక ప్రాంతంలో అల్లందేవిచెరువు గ్రామానికి చెందిన లారీలు కన్పిస్తుంటాయి. ఈ గ్రామంలో సుమారు 150 కుటుంబాలు ఉంటాయి. సుమారుగా 200 లారీల వరకు ఉన్నాయి. ఈ గ్రామంలోని ప్రతీ ఇంట్లో ఎవరో ఒకరు లారీలపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతి ఇంట్లో లారీ ఓనర్‌గా, డ్రైవర్‌గా, క్లీనర్‌గానో ఉన్నారు. 40 ఏళ్లుగా ఈ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారూ ఉన్నారు.

మొదట ఆ ఇద్దరే

అల్లందేవిచెరువు గ్రామానికి చెందిన అంతటి భిక్షపతి, యాదయ్యలు మొట్టమొదటిసారిగా ఈ వృత్తికి శ్రీకారం చుట్టారు. 1980లో డ్రైవర్లుగా పనిచేసి ఈ వృత్తిలోకి అడుగుపెట్టారు. ఈ వృత్తిలోకి అడుగుపెట్టి లారీలపై నిత్యం హైదరాబాద్‌కు వెళ్లడం అక్కడ రవాణా రంగాన్ని దగ్గరుండి చూశారు. కొంతకాలానికి వారు కూడా లారీలను కొనుగోలు చేశారు. వీరి వద్ద అదే గ్రామానికి చెందిన కొంతమంది క్లీనర్లుగా పనిచేశారు. కొంతకాలానికి వారు కూడా లారీలను కొనుగోలు చేసి లారీ యజమానులుగా మారారు. దీంతో ఒకరిని చూసి మరొకరు వారి వద్ద క్లీనర్లుగా పని చేయడం ఆ తర్వాత లారీలు కొనుగోలు చేయడం అనంతరం లారీ యజమానులుగా మారి ఆర్థికంగా స్థిరపడ్డారు. ఇలా ప్రస్తుతం ఆ గ్రామములో ప్రతి ఒక్క కుటుంబం లారీలను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఊరు లారీలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. దసరా పండుగకు ఆ ఊరినిండా ప్రతి ఇంటి ముందు లారీలే కనిపిస్తాయి. ఇలా ప్రతి కుటుంబానికి ఒకటి, రెండు వరకు లారీలు ఉండగా కొన్ని కుటుంబాలకు మూడు నాలుగు లారీలు కూడా ఉన్నాయి. ఈ ఊరిలో ఎవరిని కదిలించిన మా నాన్న డ్రైవర్ మాకు లారీలున్నాయి మా అన్నదమ్ములు డ్రైవర్లే అన్న సమాధానాలు వినిపిస్తాయి. తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీల యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్, హైదరాబాద్ ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్‌లు అల్లందేవిచెరువు గ్రామానికి చెందిన వారే కావడం రవాణా రంగంలో ఈ గ్రామానికి ఎంత పట్టు ఉందో అర్థమవుతుంది. ఇటీవల కాలంలో లారీ రంగం లాభసాటిగా లేకపోవడం, ఆశించిన స్థాయిలో ఆదాయం లభించకపోవడంతో కొత్తగా లారీలు కొనుగోలు చేయడానికి కొంత వెనుకంజ వేస్తున్నారు. నాలుగు మూడు లారీలు ఉన్న వారు కూడా కొంత తగ్గించుకుంటున్నట్లు తెలుస్తుంది.


ప్రభుత్వం బలోపేతం చేయాలి



రవాణా రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలి. ఇసుక రవాణాకు సంబంధించిన పాలసీ పారదర్శకంగా ఉండాలి. అధికారులు చిన్న విషయాన్ని కూడా పెద్దది చేస్తూ లారీల యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. లారీ యజమానులపై అధికారుల వేధింపులను అరికట్టాలి.

● సుర్వి యాదయ్య గౌడ్, ఇసుక లారీ యజమానుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు

లారీలతో మా ఊరుకు ప్రత్యేక గుర్తింపు



లారీలతో మా గ్రామానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చింది. 40 ఏళ్ల కిందట ఇద్దరు వ్యక్తులు లారీలు కొనుగోలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో వారిని చూసి అందరూ లారీలు కొనుగోలు చేసి యజమానులుగా, డ్రైవర్లుగా మారారు. ప్రస్తుతం మా ఊరి నిండా లారీలే.

● సుర్వి రాజు గౌడ్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ ఆటోనగర్

అన్ని స్థానాలకు పోటీ చేస్తాం

● టీడీపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ శేఖర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి శేఖర్ రెడ్డి

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అన్ని స్థానాలకు పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందించారని చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రామ, మండల, పట్టణ, జిల్లా కమిటీలన్నింటిని తమ రాష్ట్ర నాయకత్వం ప్రకటిస్తుందన్నారు. రెండున్నర నెలలుగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. 50వేల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 22వేల సభ్యత్వాలు పూర్తి అయ్యాయన్నారు. సభ్యత్వ నమోదులో కోదాడ నియోజకవర్గం ముందు వరుసలో ఉందన్నారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి లేదా రెండో స్థానంలో నిలపడానికి సభ్యత్వాలు పెద్దఎత్తున చేపడుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సంవత్సరం పాటు గడువు ఇవ్వడం జరిగిందని ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు లేకపోతే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రైతుభరోసా, రైతుబీమాతో పాటు రైతుల సమస్య లన్నింటిని ప్రభుత్వం పరిష్కరించాలని, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని కోరారు. జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్‌కుమార్, తేలన్న రవి పాల్గొన్నారు.

నాలుగు లీటర్ల సారా స్వాధీనం

మర్రిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని బోజ్యాతండాలో ఎక్సైజ్ అధికారులు సారా తయారు చేస్తున్న వ్యక్తులపై ఇళ్లపై ఆదివారం దా డులు నిర్వహించారు. అందులో భాగంగా బోజ్యాతండాకు మూడావత్ దీప్లా ఇళ్ల వద్ద 4 లీటర్ల సారా సరఫరా చేస్తుండగా అతడిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ సైదులు తెలిపారు. నిందితుడి వద్ద బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అతడి వెంట నాగరాజు, కుమార్, జాని పలువురు ఉన్నారు.

'ఆసరా' పింఛన్ల పెంపు ఊసేదీ..?

సూర్యాపేటసిటీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదవుతున్న ఆసరా పింఛన్ల పెంపుపై ఊసెత్తడం లేదని పింఛన్ లబ్ధిదారులు వాపోతున్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం రూ.2,016 పింఛన్ ఇవ్వగా తాము అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు రెండింతలు చేస్తాం, కుటుంబంలో ఇద్దరికీ సమానంగా పింఛన్లు ఇస్తామని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుసన్న వాగ్దానం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వస్తున్న పింఛన్ తమ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని కానీ, ప్రస్తుతం నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ పింఛన్ డబ్బులు ఏ మాత్రం సరిపోవడం లేదని పింఛన్‌దారులు పేర్కొంటున్నారు. కానీ పింఛన్ డబ్బులను ప్రభుత్వం ఎప్పుడు పెంచుతోందని లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. పాలక ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చే పింఛన్ పెంచాలని వారు కొరుతున్నారు.

సూర్యాపేట జిల్లాలో పింఛన్‌దారులు

వితంతువులు	56,969 మంది
వృద్ధులు	54,269 మంది
దివ్యాంగులు	18,770 మంది
ఒంటరి మహిళలు	6,835 మంది
గీత కార్మికులు	6,667 మంది
నేత కార్మికులు	889 మంది
ఫైలేరియా బాధితులు	2,128 మంది
డయాలసిస్	99 మంది
మొత్తం	1,46,626 మంది



సూర్యాపేట పోస్టు ఆఫీస్ వద్ద బారులు తీరిన పింఛన్ లబ్ధిదారులు (ఫైల్)

ఆశతో లబ్ధిదారుల ఎదురు చూపులు

2023 సంవత్సరం ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో నిమగ్నమైన ప్రభుత్వం పింఛన్ పెంపు విషయం మరిచి పోయిందని పింఛన్ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో కొలువుదీరిన ప్రభుత్వం తమ పింఛన్లు పెంచుతుందని ఎన్నో ఆశలు ప్రభుత్వంపై పెట్టుకున్నామని పింఛన్‌దారులు పేర్కొంటున్నారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్ రూ.2,016 నుంచి రూ.4,016కు, దివ్యాంగుల పింఛన్ రూ.4,016 నుంచి రూ. 6,016 పెంచి ఇస్తారని కాంగ్రెస్ నాయకులు ఆశలు రేకెత్తించారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పెంచి ఆదుకోవాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాలేదు

ఆసరా పింఛన్ల పెంపు విషయమై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి మా కార్యాలయానికి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. పింఛన్ల పెంపునకు సంబంధించిన ఉత్తర్వులు వచ్చిన వెంటనే వాటికి సంబంధించిన విధివిధానాలను తయారు చేస్తాం. లబ్ధిదారులకు పెంచిన పింఛన్లు పంపిణీ చేస్తాం.

-అప్పారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సూర్యాపేట జిల్లా

పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్లు పెంచాలి



నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. గత ప్రభుత్వం దివ్యాంగులకు ఆసరా పింఛన్ రూ. 4,016లు ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులకు ఇచ్చే పింఛన్ రూ. 2,016 నుంచి రూ.4,016 కు దివ్యాంగుల పింఛన్ రూ.4,016 నుంచి రూ.6,016 ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఆసరా పింఛన్లు పెంచి లబ్ధిదారులను ఆదుకోవాలి.

-ఉప్పనపల్లి సైదులు, మామిళ్లగడ్డ, సూర్యాపేట

పదేళ్లుగా పింఛను కోసం ఎదురుచూస్తున్నా



తెలంగాణ ఏర్పడిన సంవత్సరం తర్వాత వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. ఇప్పటి వరకు నాకు పింఛను మంజూరు కాలేదు. ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని గడపడం కష్టంగా ఉంది. ప్రభుత్వం పింఛన్ల పై ఒక నిర్ణయం తీసుకొని, నాలాంటి వాళ్లకు ప్రభుత్వం అండగా ఉండాలి.

- ఇరుగు రేణుక, తాళ్లగడ్డ, సూర్యాపేట

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	560.50 అడుగులు
ఎడమకాల్వకు నీటి విడుదల	6,478క్యూసెక్కులు
కుడికాల్వకు	9,000 క్యూసెక్కులు
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
సాగర్‌కు నీటి రాక	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
పూర్తి అవుట్‌ఫ్లో	19,058 క్యూసెక్కులు

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	41.14 టీఎంసీలు
ఔట్ ఫ్లో	: 2000 క్యూసెక్కులు
ఇన్ ఫ్లో	: నిల్

- మేళ్లచెర్వు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	640.49 అడుగులు
ఇన్‌ఫ్లో	129.28 క్యూసెక్కులు
కాల్వలకు నీటి విడుదల	45.36 క్యూసెక్కులు

- కేతేపల్లి

వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

మర్రిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చర్లగూడ, మర్రిగూడ మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపిన కథనం ప్రకారం. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన బూడిద రాములు నాంపల్లి మండలం వడ్డేపల్లిలో ఉంటున్న కోడళ్లు, మనుమళ్లను చూడడానికి బైక్‌పై వెళ్తున్నాడు. ఈక్రమంలో చర్లగూడ, మర్రిగూడ మార్గం మధ్యలోనే మూలమలుపు కల్వర్టు వద్ద బైక్ అదుపు తప్పి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

యాద'గిరి'పై భక్తుల కోలాహలం



ప్రాకార మండపంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు



ఆలయ ఉత్తర తిరువీధిలో భక్తుల సందడి

భువనగిరి అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం భక్తులతో ఆదివారం కోలాహలంగా మారింది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించు కునేందుకు భక్తులు అధికంగా వాహనాలపై వచ్చారు. క్షేత్రం ఉత్తరభాగంలోని పార్కింగ్ స్థలం పూర్తిగా వాహనాలతో నిండిపోవడంతో రింగ్ వెంట అక్కడక్కడ, వైకుంఠద్వారం ఇరువైపుల వాహనాలు పార్కింగ్ చేశారు. కొండ పైన పార్కింగ్ స్థలం లేదని మైక్ ద్వారా ఆలయ అధికారులు ప్రకటిస్తూ 15 నిమిషాలకు ఒకసారి వాహనాలను అనుమతించారు. అప్పటికే పట్ట ణంలోని ప్రధాన రహదారి వెంట వాహనాల రాక కొనసాగుతూనే ఉంది. కొండపైన శివకేశవులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉభయ క్యూలైన్లలో భక్తులు బారులు తీరగా ప్రత్యేక దర్శనానికి గంట, ధర్మ దర్శనానికి రెండు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. కాగా, క్యూకాంప్లెక్స్‌లతో పాటు ప్రధానాలయం, కల్యాణోత్సవ మండపం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, విష్ణు, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట, వాహన పూజలు తదితర ప్రాంగణాల్లో భక్తులతో సందడి నెలకొంది. ఆలయ ఉత్తర దిశలో భక్తులు ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లులు, మహిళల తూర్పు రాజగోపురం తరలించేందుకు బ్యాటరీ వాహనాలు వినియోగించారు. రద్దీకి తగినట్లుగా కొండపైకి, కిందకు భక్తులను తరలించేందుకు అధి కారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 51,40,252 ఆదాయం సమకూరినట్లు, 47వేల మందికిపై గా దర్శించు కున్నట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొపిన అర్చకులు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, పాతగుట్ట స్వా మిఅమ్మవార్లకు నిత్య పూజలు నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్ర హవన పూజలు నిర్వహించారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. కాగా, స్వామివారిని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో భాస్కర్‌రావు స్వామివారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదం అందజేశారు.

జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

● హైదరాబాద్‌కు భారీగా తరలిన ప్రజలు



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారి పై బారులు దీరిన వాహనాలు

చౌటుప్పల్‌టౌన్, చౌటుప్పల్‌రూరల్, కేతేపల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-విజయవాడ 65వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతూనే ఉంది. సంక్రాంతి పండుగకు ఏపీతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్వగ్రామాలకు వెళ్లిన ప్రజలు మూడు రోజుల నుంచి హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం సైతం హైవే వాహనాలతో రద్దీమయమైంది. హైవే వెంట గ్రామాల్లో రహదారాపై వాహనాలు బారులు తీరి వెళ్తుండడంతో స్థానికులు రోడ్డు దాటడం కష్టతరంగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ నెలకొంది. టోల్‌గేట్ వద్ద వాహనాలు బారులు తీరాయి. పంతంగి వద్ద 16గేట్లకు 12గేట్ల ద్వారా హైదరాబాద్ వైపు వాహనాలను మళ్లించారు. నాలుగేట్లలో విజయవాడ వైపు మళ్లిం చారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ వైపు 20వేల వాహనాలు వెళ్తుండగా ఆదివారం మరో 25వేల వాహనాలు అదనంగా వెళ్లినట్లు టోల్ గేట్ నిర్వా హకులు తెలిపారు. జాతీయ రహదారి పై ట్రాఫిక్ అంతరాయం కలగ కుండ 200 మంది పోలీసులను నియమించారు. ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐలు మన్మథకుమార్, విజయ్ మోహన్ పర్యవేక్షణతో సంక్రాంతి వాహనాలు ప్రశాంతంగా హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లి తిరిగి నగరానికి చేరుకున్నాయి. ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో బస్‌ల కోసం ప్రయా ణికులు పరుగులు తీశారు. హైద రాబాద్ నుంచి సిటీ బస్‌లు ఎక్కువగా నడిపించడంతో ప్రయాణికులకు ఊరట లభించింది.


కేతేపల్లి గ్రామ శివారులో గల టోల్‌ప్లాజా నుంచి శనివారం దాదాపు 34వేల పైచిలుకు వాహనాలు వెళ్లగా అందులో 28వేల వరకు హైదరాబాద్ వైపునకు వెళ్లినవే ఉన్నాయి. ఈ టోల్‌ప్లాజాలో 12టోల్ కౌంటర్లు ఉండగా హైదరాబాద్ వైపునకు 6 కౌంటర్లు, విజయవాడ వైపునకు 5కౌంటర్లు తెరిచి ఉంచగా ఒక కౌంటర్‌ను మూసి వేశారు. ఆదివారం సైతం ఈ రూట్‌లో 30వేల వరకు వాహనాలు ప్రయాణించి ఉంటాయని టోల్‌ప్లాజా సిబ్బంది పేర్కొంటున్నారు.

● కోదాడ రూరల్ (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో ఆంధ్రా వైపు నుంచి హైదరాబాద్‌కు బయలేర్దడంతో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. సోమవారం (నేటి) నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతుండడంతో తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. దీంతో ఆదివారం ఉదయం నుంచి కార్లతో పాటు ద్విచక్ర వాహనాలు కూడా హైదరాబాద్ వైపు భారీగా తరలివెళ్లాయి. దీంతో పాటుగా ఆర్టీసీ బస్టాండ్‌లో కూడా ప్రయాణికుల రద్దీ ఆదివారం విపరీతంగా పెరిగింది. హైదరాబాద్‌కు బస్సులు లేక ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురయ్యారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు కూడా సరిపోక ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

పెద్దవూర,జనవరి 19:(ఆంధ్రజ్యోతి): అతి వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీ కొనడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పెద్దవూర మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన నిమ్మల సతీష్ బైక్‌పై ముసలమ్మ చెట్టు గ్రామం నుంచి పెద్దవూర వైపునకు వస్తున్నాడు. ఈక్రమంలో వై జంక్షన్ వద్దకు రాగా అదే సమయంలో హాలియా నుంచి సిమెంట్ లోడ్‌తో వస్తున్న లారీ డ్రైవర్ అతి వేగంతో బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సతీష్ చేయికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

పరుగు పందెంలో ప్రతిభ



దుబ్బ కిషన్

వలిగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): యదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ప్రొద్దటూరు గ్రామానికి చెందిన దుబ్బ కిషన్ ముంబాయి మార్తాన్ ఆదివారం నిర్వహించిన పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచాడు. ఉదయం 4.20.17 నిమిషాల్లో 42.195 కిలో మీటర్ల పరుగును పూర్తి చేశారు. కాగా కిషన్ హైదరాబాద్‌లో ఇంటిలిజెన్స్ ఐసీసీసీ కంట్రోలర్‌రూమ్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన గతంలో కాశ్మీర్ మార్తాన్‌లో కూడా పతకం సాధించాడు. విజేతను పలువురు అభినందించారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేసిన ఆర్టీసీ సిబ్బంది



అఖిలకు ల్యాప్‌టాప్ బ్యాగును అందజేస్తున్న నార్కట్‌పల్లి డిపో సిబ్బంది

నార్కట్‌పల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): బస్సులో సీటు కోసం పెట్టిన ల్యాప్‌టాప్ బ్యాగును విద్యార్థినికి అందజేసి ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల అభినందనలు అందుకున్నారు. ఆదివారం జరిగిన ఈ సంఘ టనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా మల్లారెడ్డిపల్లికి చెందిన కే.అఖిల హైదరాబాద్‌లో చదువుకుంటోంది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన అఖిల తిరిగి హైదరాబాద్‌కు వెళ్లే క్రమంలో సూర్యాపేట బస్టాండ్‌లో వద్ద ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కి రూ.73,000ల విలువైన ల్యాప్‌టాప్ బ్యాగును తొలుత సీటులో పెట్టింది. ల్యాప్‌టాప్ బ్యాగుతో పాటు వెంట తెచ్చుకున్న ఇంకొక దుస్తుల బ్యాగును తెచ్చేందుకు బస్సు దిగింది. కానీ ఇది గమనించకుండా బస్సు డ్రైవర్ అక్కడి నుంచి బయల్దేరాడు. మరో బ్యాగును తెచ్చి బస్సెందుకు చూడగా అప్పటికే బస్సు వెళ్లిపోయింది. దీంతో బాధితురాలు సూర్యాపేట డీఎంకు విషయాన్ని చెప్పింది. విద్యార్థిని ఇచ్చి న సమాచారం ఆధారంగా సూర్యాపేట డీఎం నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో సూపర్‌వైజర్ ఎంవీ చారికి ఫోన్ ద్వారా బస్సులో ఓ విద్యార్థినికి చెందిన ల్యాప్‌టాప్ బ్యాగు ఉన్న సమాచారం ఇచ్చాడు. వెంటనే అప్రమత్తమైన చారి తన సిబ్బందితో కలిసి ఖమ్మం డిపో బస్సు నార్కట్‌పల్లి బస్టాండ్ చేరగానే ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. ఆ వెంటనే మరో బస్సులో నార్కట్‌పల్లికి వచ్చిన అఖిలకు ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగును అందజేయగా సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

మరో ఘటనలో:

మరో ఘటనలో ఓ వృద్ధురాలికి చెందిన బ్యాగును కూడా నార్కట్‌పల్లి బస్టాండ్ సిబ్బంది అందజేశారు. నేరేడుచర్లకు చెందిన మీసాల నాగమ్మ కోదాడ డిపో బస్సులో ఎక్కి హైదరాబాద్‌కు బయల్దేరింది. నార్కట్‌పల్లి బస్టాండ్ చేరుకున్న సమయంలో మూత్రవిసర్జనకు బస్సు దిగింది. వెళ్లి వచ్చేలోపే బస్సు వెళ్లిపోయింది. వెంటనే చిట్యాల బస్‌స్టేషన్‌లో విధుల్లో ఉన్న సిబ్బందికి సమాచారం ఇవ్వగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాగులో ఉన్న నగదు రూ.2 వేలు. వస్తువులను ఆమెకు అందజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధం

కోదాడ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రెడ్లకుంట గ్రామానికి చెందిన కస్తాల శివకుమార్ గ్రామంలో రోడ్డుపక్కన కిరాణ దుకాణం పెట్టుకుని జీవిస్తున్నాడు. 18న అర్ధరాత్రి 12 గంటకు షార్ట్ జరిగి ఆకస్మాత్తుగా దుకాణంలో మంటలు వ్యాపించి నిత్యావసర సరుకులు, ఫ్రిజ్‌తో పాటు కూరగాయలు, బియ్యం బస్తాలు పూర్తిగా కాలిపోయాయి. సుమారు లక్ష వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌కు పంపిన వినతిపత్రంలో పేర్కొన్నారు. తనకు దుకాణమే జీవనాధారమని, విద్యుదాఘాతంతో వల్ల దుకాణం పూర్తిగా దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.

కోదాడ బస్టాండ్ ఆధునికీకరణకు రూ.17.95 కోట్లు

కోదాడ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఆధునికీకరణ పనుల కోసం రూ. 17.95 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 6న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతితో కలిసి బస్టాండ్, కోదాడ డిపోను పరిశీలించారు. ఈ సమయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోదాడ బస్టాండ్ ఆధునికీకరణ కోసం నిధులు మంజూరు చేయాలని, బస్టాండ్‌కు జాతీయ రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని, బస్టాండ్‌లో కూడా ప్రయాణికుల కోసం ఏసీ గదులు ఏర్పాటు చేయాలని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతికి రవాణా మంత్రిని కోరారు. దీంతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోదాడ బస్టాండ్ ఆధునికీకరణ పనుల కోసం రూ. 17.95 కోట్లు మంజూరు చేశారు.

టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో పాటుగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో బస్టాండ్ ఆధునికీకరణ పనుల కోసం నిధుల మంజూరీతో పాటు డిపోకు కూడా ఐదు పల్లెవెలుగు బస్సులు, ఒక ఏసీ బస్సును మంజూరు చేశారు. దీంతో పాటుగా మంత్రి ఉత్తమ్ కృషితో రవాణా మంత్రి బస్టాండ్ ఆధునికీకరణకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పద్మావతి ఇరువురు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

కుక్కల దాడిలో 14 గొర్రెలు మృతి

మోటకొండూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కుక్కల దాడిలో 14 గొర్రెలు మృతి చెందగా 10 గొర్రెలు గాయపడ్డాయి. ఈ సంఘటన ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో జరిగింది. బాధితుడు జన్నే చిన్న భిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. తను గొర్రెలను రోజువారీగా సాయంత్రం వరకు మేపుకొచ్చి గ్రామ శివారులోని తన పొలం వద్ద ఏర్పాటు చేసుకున్న మందలో వదిలి రాత్రి 10 గంటలకు ఇంటికి వెళ్లాడు. రాత్రి వేళలో వీధి కుక్కలు మందలోకి ప్రవేశించి గొర్రెలపై దాడి చేశాయి. ఆదివారం తెల్లవారుజామున మంద వద్దకు వచ్చి చూడగా 14 గొర్రెలు మృతి చెందినట్లు తెలిపారు. సుమారు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రభుత్వం పరిహారం అందించి అదుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ అధికారులు కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

చెప్పేవారే.. ఇలా చేస్తే ఎలా?

- కలెక్టరేట్ ఆవరణ పరిసరాల్లో పేరుకుపోతున్న చెత్తా చెదారం
- సంక్షేమ భవన్‌లో కంపుకొడుతున్న మూత్రశాలలు
- పట్టించుకోని అధికారులు

పబ్లిక్ డిమాండ్ PUBLIC DEMAND



కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం



అధ్వానంగా పరిసరాలు, (ఇన్‌సెట్‌లో) ఖాళీ మద్యం సీసాలు

నల్లగొండటౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛభారత్, పచ్చదనం పరిశుభ్రత అంటూ నిత్యం ప్రసంగాలు ఇచ్చే అధికారులు వారి సొంత కార్యాలయాల ఆవరణలో పరిశుభ్రతను మాత్రం పట్టించుకోవడం లేదు. నిత్యం వందలాది మంది వ చ్చేపోయే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎక్కడి సమస్యలు అ క్కడే దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా కలెక్టరేట్ ఆవరణ పరిసరాల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోంది. ఫలితంగా అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కలెక్టరేట్ ప్రధాన కార్యాలయం మినహా మిగతా కార్యాలయాల్లో అనేకచోట్ల చెత్త దర్శనమిస్తోంది. జిల్లా మత్స్య శాఖతో పాటు జిల్లా ట్రెజరీ కార్యాల యం, ఉదయాదిత్య భవన్ పరిసరాలలో, స్పెషల్ కలెక్టర్ కార్యాలయం వద్ద చెత్త పేరుకుపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక సంక్షేమ భవన్‌ను కొద్దికాలం క్రితమే ఆధునికీకరించినా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అధికారులు, సిబ్బంది అలసత్వం స్పష్టం కనిపిస్తోంది. దీంతో సంక్షేమభవన్ ఆవరణలో చెత్తమయంగా మారింది. ఇకపోతే కొన్ని కార్యాలయాల వద్ద తాగేసిన మద్యం బాటిళ్లు కూడా కనపడుతున్నాయి. అయినా వాటిని తొలగించే వారే కరవవ్వడంతో వివిధ అవసరాల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చి పోయే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన వారే ఇలా చేస్తే ఎలా అంటూ మండిపడుతున్నారు.

కంపుకొడుతున్న మూత్రశాలలు

కలెక్టరేట్ ఆవరణలో గల మూత్రశాలలు నిర్వహణ లోపం కారణంతో కంపుకొడుతున్నాయి. సంక్షేమ భవన్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న మూత్రశాలలు మరుగుదొడ్లను ఎవరూ పట్టించుకోకపోవడంతో మూత్రశాలలు కంపుకొడుతున్నాయి. కొన్ని మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. ఇక మరికొన్ని కార్యాలయంలో మూత్రశాలలు ఎప్పుడూ తాళం వేసే ఉంటున్నాయి. దీంతో ఆయా కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని నెలల క్రితం డీపీఆర్వో కార్యాలయ వాహన పార్కింగ్ ఆవరణలో, ఎన్నికల విభాగం ఈవీఎం గోదాముల వద్ద ఏర్పాటు చేసిన మోడ్రన్ మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్వహణ లోపం కారణంగా నిరుపయోగంగా మారాయి.

అధికారులు చొరవ తీసుకొని వాటిని వినియోగంలోకి తీసుకువస్తే బాగుంటుందని కలెక్టరేట్‌కు వచ్చే సందర్శకులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు సిబ్బంది అపరిశుభ్ర వాతావరణంలో లేకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



అధ్వానంగా తయారై కంపుకొడుతున్న మరుగుదొడ్లు

విద్యుత్ సరపరాకు అంతరాయం

నల్లగొండటౌన్, జనవరి19 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌లైన్‌లలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు, ప్రకాశంబజార్, మాన్యంచల్క, దారుషఫాకాలనీ, బస్టాండ్, డాక్టర్స్ కాలనీ, శ్యామ్స్ నగర్, భారత్ గ్యాస్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుతుందని ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

21 నుంచి గ్రామసభలు

మర్రిగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు నిర్వహించి పథకాలపై లబ్ధిదారులను ఎంపిక చేయబడుతుందని ఎంపీడీవో మున్నయ్య తెలిపారు. రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాల గురించి సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుల పరిశీలనపై మూడు టీమ్‌లుగా ఏర్పడి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ ఫోరం

జిల్లా అధ్యక్షుడిగా సాయిశశాంక్‌రెడ్డి



నూతనంగా ఎన్నికైన మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ ఫోరం నాయకులు

నల్లగొండ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎం.సాయి శశాంక్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని టీఎన్జీవోస్ భవనంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో టీఎన్జీవోస్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎం.సాయి శశాంక్‌రెడ్డి, కార్యదర్శి మిర్యాల వెంకటపతి, కోశాధికారి ఎండీ. ముబీన్ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షురాలిగా జె.అనురాధ ఎన్నికయ్యారు. సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి, కోశాధికారి మేడి జయరావు, అర్బన్ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, కొండమల్లేపల్లి అధ్యక్షుడు కె.ప్రదీప్, భాస్కర్, దుర్గయ్య, మెడికల్ హెల్త్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివమాలధారణ మహోత్సవం



శాలిగౌరారంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న శివమాలధారులు

శాలిగౌరారం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో 25వ వార్షిక శివమాలధారణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయ ధర్మకర్త దాచావరం రాంబాబుశర్మ, శాలిగౌరారం గ్రామ పురోహితులు రామడుగు వెంకట్రామశర్మ ఆధ్వర్యంలో 28మంది శివభక్తులకు వేదమంత్రాలతో శివమాల ధరించారు. 40 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలు, నిష్ఠతో పూజలు చేయాలని వారు మాలధారులకు సూచించారు. కార్యక్రమంలో గురుస్వామి అనుముల గోవర్ధన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

శాలిగౌరారం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): క్రీడలు స్నేహభావంతో పాటు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు నూక కిషోర్‌యాదవ్ అన్నారు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రానికి ఆయన హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్కంఠగా సాగిన పోటీల్లో కొత్తపేట ప్రథమ, పెర్కకొండారం జట్టు ద్వితీయ బహుమతిని గెలుపొందాయి. గెలుపొందిన జట్లకు నగదు పారితోషికంతో పాటు షీల్డ్‌ను ఆయన నిర్వాహకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో శంకర్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ శెగ్గం శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగదుడ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు నూక జానయ్య, దుబ్బ వెంకన్న, వేముల బాలరాజు, ఓయూ జేఏసీ నాయకులు దేవరకొండ నరేష్, పుల్లం శంకర్, నిర్వాహకులు నూక మిత్రసేన్, రమేష్, శివ, వెంకన్న, వీరేందర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నల్లగొండటౌన్, కనగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. కనగల్, తిప్పర్తి, నల్లగొండ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. కనగల్ పర్యటనలో భాగంగా మంత్రి దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శిస్తారని, అనంతరం జరిగే ఆలయ కమిటీ సన్మానసభలో పాల్గొంటారని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

కేతేపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూరి విక్రమ్ అన్నారు. వర్గీకరణ చేపట్టాలని కోరుతూ ఈ నెల 23న కేతేపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలో నిర్వహించే 'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు' సభకు రావాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి, గోపాల్, తిరుమలేష్, రామరాజు, గణేష్, బన్నీ ఉన్నారు.

కొనసాగుతున్న 'రైతు భరోసా' సర్వే

మర్రిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండలంలో రైతుభరోసా సర్వే కొనసాగుతుందని తహసీల్దార్ బక్క శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కమ్మగూడ, లెంకపల్లి, తిరుగండ్లపల్లి, రాజుపేట తండా గ్రామాల్లో సిబ్బంది పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌నాయక్, ఏవో హేమలత తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు అందే విధంగా చూడాలి

మర్రిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అదేవిధంగా చూడాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ రైతబంధు కమిటీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట యాదగిరి, బిక్షం, వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్ పలువురు ఉన్నారు.

టీయూడబ్ల్యూజే 143 జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మీకాంత్

నల్లగొండ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): టీయూడబ్ల్యూజే 143 జిల్లా ఉపాధ్యక్షుడిగా పొలగోని లక్ష్మీకాంత్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు.

కంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



కంటి వైద్యశిబిరంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణులకు కంటి స మస్యలను పరిష్కరించడంతో పాటు పేదల జీవితాల్లో కంటి వెలుగులు నింపాలన్న సంకల్పంతో కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకు ముందు ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ప్రజలు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు కంటి సమస్య ను దూరంచేయాలన్న ఉద్దేశ్యంతో కంటి వైద్యశిబిరాలను నిర్వహించేందు కు శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, ము నిసిపాలిటీల్లో విడతల వారీగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్న ట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా రవాణా, భోజనం సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. నిర్దేశించిన ప్రకారం వెయ్యి మందికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయగా రెట్టింపు సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పరీక్షలు చేయించుకున్న వారిలో కంటి ఆపరేషన్ అవసరమైన వారిని వెం టనే ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. కళ్ల జోళ్లు, మం దులు అవసరమైన వారికి వారంలోగా ఇంటికి నేరుగా పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ నరేందర్, సీఐ వెంకటయ్య, మునుగోడు, చండూరు, గట్టుప్పల్ ఎస్ఐలు ఇరుగు రవి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, టీపీసీసీ నాయకుడు నారబోయిన రవిముదిరాజ్, యువజన కాం గ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, సైదులు, నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, పాశం సురేందర్‌రెడ్డి, బూడిద లింగయ్యయాదవ్, వట్టికోటి శేఖర్, దోటి వెంకటేష్, జిట్టగోని యాదగిరి, జంగిలి నాగరాజు, చెరుపల్లి వెంకటేశం, అనంత లింగస్వామి, జక్కలి శ్రీనుయాదవ్, అన్వర్, ఆరేళ్ల సైదులు, బండారు మల్లేష్, కొంక శంకర్, సైదులు, సాయికుమార్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ క్రీడ ఎంతో అవసరం



కలర్ బెల్టులు, మెడల్స్ అందుకున్న క్రీడాకారులతో కేవీ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు

నల్లగొండ స్పోర్ట్స్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు మార్షల్ క్రీడ ఎంతో ఉపయోగపడుతుందని కేంద్రీయ విశ్వ విద్యాలయ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా తైక్వాండ్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలో ఆదివారం నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్టు పోటీ పరీక్షకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తైక్వాండో క్రీడను నేర్చుకోవడం వల్ల మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు కలర్ బెల్ట్‌లను, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ది తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ ఎం.యూనుస్ కమాల్, కోశాధికారి అంబటి ప్రణీత్, సీనియర్ క్రీడాకారులు మణి అభిరామ్, మూహీద్, అజుం, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్

నాంపల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జనాభా పరంగా అధిక శాతం ఉన్న యాదవులు రాజకీయంగా ఎదగాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల కొండల్‌యాదవ్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన యాదవ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పిస్తూ యాదవులు రాజకీయంగా ఎదగడానికి సహకరించాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన యాదవులను ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రత్యేక పథకాలు అమలుచేయాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం నాయకులు సొమ్మనబోయిన సుధాకర్‌యాదవ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల కొండల్ యాదవ్, నేతాళ్ల అంజనేయులు, అబ్బనబోయిన ఏడుకొండలు, నేతాళ్ల కొండల్ యాదవ్, అబ్బనబోయిన చందుయాదవ్, బట్టు జగన్‌యాదవ్, పంగ రాంమోహన్‌యాదవ్, బెల్లి సత్తయ్య, రామస్వామి యాదవ్, రామాంజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఎం ముందంజ



కేతేపల్లిలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బొజ్జ చినవెంకులు

చిట్యాల, కేతేపల్లి, కనగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఎం ముందంజలో ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాలలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సీపీఎం రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు జిట్ట సరోజ, బొబ్బల సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహ, లక్ష్మీనారాయణ, శంకరయ్య, మారయ్య పాల్గొన్నారు.

● కేతేపల్లి మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు మహాసభల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. పేదలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు ఏళ్ల అశోక్‌రెడ్డి, కోట లింగయ్య, ఊర ఎల్లయ్య, వి.సైదయ్య, బి.అంజయ్య, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

● కనగల్‌లో సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కానుగు లింగస్వామి, సైదులు, సుల్తానా, బిక్షం, రాంబాబు, వెంకన్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

శిలఫలకానికి 'రాళ్లే' ఆధారం

- చెర్వుగట్టు ఘాట్ రోడ్డు వద్ద ప్రమాదకరంగా శిలాఫలకం



రాళ్లపై ప్రమాదకరంగా ఉన్న శిలాఫలకం

నార్కట్‌పల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం గుట్టపైకి చేరుకోవడానికి ఘాట్‌రోడ్డు వద్ద ఓ శిలాఫలకం రాళ్లపై ఆధారపడి ఉంది. ఏ మాత్రం రాళ్లు కదిలినా ఫలకం కూలడం ఖాయం. ప్రమాదం పొంచి ఉన్నా ఇది ఎవరికీ కనిపించలేదు. ఘాట్‌రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం వేసిన ఈ శిలాఫలకం వేశారు. కారణం ఏదైనా పునాది రాళ్లపై నిలబడి ఓ పక్కకు ఒరిగి ఉంది. ఘాట్‌రోడ్డు టోల్‌గేట్ వద్ద ఉన్న ఈ శిలాఫలకం ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని సిబ్బంది గుర్తించడం లేదు. ఈ ఘాట్‌రోడ్డు గుండా వెళ్లే భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగక ముందే ఆ శిలాఫలకాన్ని సరిచేయాలని పలువురు కోరుతున్నారు.

'మహాధర్నాను విజయవంతం చేయాలి'

శాలిగౌరారం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండలో జరగబోయే రైతు మహాధర్నాకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు చాడ హతీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజలాల్ శేఖర్ బాబు, దుబ్బ వెంకన్న, దాసరి నతానీయల్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వేమన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

నల్లగొండ కల్చరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రజాకవి యోగి వేమన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకని ప్రముఖ రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కవితా దోస్తాన్ నల్లగొండ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కవి వేమన జయంతి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వేమన పద్యాల్లో ఎన్నో నైతిక విలువలు ఉన్నాయన్నారు. సామాజిక సమస్యలపై యోగి వేమన తన పద్యాల ద్వారా ప్రజలను చైతన్యపర్చారన్నారు. కార్యక్రమంలో రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, అలుగుబెల్లి రాంరెడ్డి, వైద్యులు శ్రీనివాస్, సైదిరెడ్డి, మురళీధర్, అసిస్టెంట్ లైబ్రరేరియన్ కట్ట నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడా పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 24వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంపిక పోటీలకు ఈ నెల 21వ తేదీలోగా మేకల అభినవ్ స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగులు రిపోర్టు చేయాలని డీవైఎస్‌వో కుంభం నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, ఖోఖో, యోగా, చెస్, క్యారం, హాకీ, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, రెజ్లింగ్ వంటి క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9440072854 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు

నల్లగొండ, కనగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జి ల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం బొట్టుగూడ పాఠశాల 2009-10 పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ హెచ్ఎం షాపెల్లి రవిప్రసాద్ మాట్లాడుతూ బొట్టుగూడ పాఠశాల చరిత్ర గొప్పదని, ఇ క్కడ విద్యాభ్యాసం చేసిన వారు ఉన్నతస్థానానికి ఎ దిగారని పేర్కొన్నారు. తాను కూడా ఈ పాఠశాలకు చెందిన విద్యార్థినేనని, అదేవిధంగా ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చే సినట్లు పేర్కొన్నారు. పూర్వవిద్యార్థుల ఆత్మీయ స మ్మేళనంతో విద్యార్థులు మాత్రమే కూడా ఉపాధ్యాయులను సైతం కలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కా ర్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు తీగల శంకరయ్య, పూర్వ ఉపాధ్యాయులు ఇందిర, సలీం, ప్రభాకర శర్మ, నర్సింహారెడ్డి, గిరిబాబు, అంజద్, పూర్వ విద్యార్థులు లింగస్వామి, సందీప్, మేఘన పాల్గొన్నారు.

● కనగల్ మండలంలోని జీఎడవల్లి జడ్పీ హైస్కూల్‌లో 1995- 96 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అప్పటి ఉపా ధ్యాయలు మోహన్‌రెడ్డి, అంజిరెడ్డిలకు వారు పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బోయినపల్లి మాజీ సర్పంచ్‌పగిళ్ల యాదయ్య, బొడ్డుపల్లి శంకర్, ఎండీ ఆసీఫ్, ఐతగోని నరేందర్‌గౌడ్, మోహన్‌రెడ్డి, జనార్ధన్, నర్సింహ, బాబా, సుంకిరెడ్డి నర్సిరెడ్డి, శేఖర్ రెడ్డి, స్వర్ణ, రాణి, వనజ, పద్మ, సుమతి పాల్గొన్నారు.



జీఎడవల్లి హైస్కూల్‌లో విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న అప్పటి విద్యార్థులు



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.139	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0 , కనిష్ఠం 16.4





మునిసిపాలిటీల్లోనూ ప్రత్యేకాధికారులే!

- ఈ నెల 26తో ముగియనున్న పాలకవర్గాల గడువు
- నకిరేకల్‌కు మాత్రం 2026 మే నెల వరకు
- రాష్ట్రంలో అధికార మార్పిడితో జోరుగా సాగిన కుర్చీలాట
- అసెంబ్లీకి ముందు బీఆర్ఎస్, ఆ తర్వాత కాంగ్రెస్ వశమైన పుర పీఠాలు
- అవిశ్వాసాల తర్వాత ఎన్నికైన చైర్మన్లలో నైరాశ్యం
- పర్సన్ ఇన్‌చార్జీలుగా బాధ్యతలు ఇస్తారనే ఆశాభావం

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): మునిసిపాలిటీల్లో ఈనెల 27 నుంచి ప్రత్యేకాధికారుల పాలన అమలులోకి రానున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. పుర పాలక వర్గాల గడువు ఈ నెల 26తో ముగియనుంది. దీంతో ఆలోగా ప్రభుత్వం జీవో విడుదల చేస్తుందని అంతా భావిస్తున్నారు. గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో ఇప్పటికే ప్రత్యేకాధిరుల పాలన సాగుతుండగా, అదే రీతిలో మునిసిపల్ పాలకవర్గాల గడువు ముగిశాక ప్రత్యేకాధికారులను నియమించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే స్థానిక ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో మునిసిపాలిటీలకు సైతం మూడు, నాలుగు మాసాల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయని, ఈ కొద్దికాలానికి మునిసిపల్ చైర్మన్లకే పర్సన్‌ఇన్‌చార్జిలుగా అవకాశం కల్పిస్తారని కొందరు చైర్మన్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీపర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన వచ్చాక ప్రత్యేకాధికారుల పాలనా? లేక పర్సన్‌ఇన్‌చార్జిల నియామకమా? అనే విషయంపై తుది నిర్ణయం తీసుకొని, ఈనెల 26 సాయంత్రంలోగా జీవో విడుదల చేస్తారని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 19 మునిసిపాలిటీలకు ఈనెల 26తో 18 పుర పాలకవర్గాల గడువు ముగుస్తుండగా, నకిరేకల్ మునిసిపాలిటీలో మాత్రం 2026 మే 8 వరకు గడువు ఉంది. దీంతో ఆ ఒక్క మునిసిపాలిటీలో అప్పటి వరకు పాలకవర్గమే కొనసాగనుంది.

కాంగ్రెస్ వచ్చాక మునిసిపాలిటీల్లో మారిన సీన్

ఉమ్మడి జిల్లాలోని 19 మునిసిపాలిటీల్లో 2023 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేంతవరకు అన్ని పాలకవర్గాలు బీఆర్ఎస్ చేతిలోనే ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక ఎన్నికలు జరగకముందే దేవరకొండ, చిట్యాల, హుజూర్‌నగర్, చౌటుప్పల్, యాదగిరిగుట్ట మునిసిపల్ చైర్మన్లు, మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత అవిశ్వాస తీర్మానాలతో సూర్యాపేట, ఆలేరు మునిసిపాలిటీలను బీఆర్ఎస్ నిలబెట్టుకోగా, నల్లగొండ, హాలియా, నందికొండ, కోదాడ, నేరేడుచర్ల, తిరుమలగిరి, మోత్కూరు, భువనగిరి, నకిరేకల్ మునిసిపాలిటీల్లో అవిశ్వాసాల ద్వారా చైర్మన్ పీఠాలను కాంగ్రెస్ కైవసం చేసుకొంది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, ఆయన వర్గీయులైన కౌన్సిలర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. భూదాన్‌పోచంపల్లి, చండూరులో మాత్రమే అవిశ్వాసం ప్రస్తావన రాలేదు. చండూరు మునిసిపల్ పాలకవర్గం ఏర్పాటైనప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్‌పర్సన్ ఎన్నికవగా, ఉప ఎన్నిక సందర్భంలో ఆమె మెజార్టీ కౌన్సిలర్లతో కలిసి

మిగతా 6వ పేజీలో...

మునిసిపాలిటీ	ప్రస్తుత చైర్మన్/చైర్‌పర్సన్	పార్టీ	పదవీకాలం
నల్లగొండ	బుర్రి శ్రీనివాస్‌రెడ్డి	కాంగ్రెస్	11నెల 21రోజులు
మిర్యాలగూడ	తిరునగరు భార్గవ్	కాంగ్రెస్	5 ఏళ్లు
దేవరకొండ	ఆలంపల్లి నరసింహ	కాంగ్రెస్	5 ఏళ్లు
నందికొండ	తిరుమలకొండ అన్నపూర్ణ	కాంగ్రెస్	11.16నెలలు
హాలియా	ఎడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి	కాంగ్రెస్	10.19నెలలు
చిట్యాల	కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	5 ఏళ్లు
నకిరేకల్	చౌగాని రజితశ్రీనివాస్	కాంగ్రెస్	-----
చండూరు	తోకల చంద్రకళ	బీఆర్ఎస్	5 ఏళ్లు
హుజూర్‌నగర్	గెల్లి అర్చన రవి	కాంగ్రెస్	5 ఏళ్లు
కోదాడ	సామినేని ప్రమీల	కాంగ్రెస్	11.27నెలలు
సూర్యాపేట	పెరుమాళ్ల అన్నపూర్ణ	బీఆర్ఎస్	5 ఏళ్లు
తిరుమలగిరి	శాగంటి అనసూయ	కాంగ్రెస్	9.20 నెలలు
నేరేడుచర్ల	బచ్చలకూరి ప్రకాష్	కాంగ్రెస్	11.14 నెలలు
భువనగిరి	పోతంశెట్టి వెంకటేశ్వర్లు	కాంగ్రెస్	10.28 నెలలు
ఆలేరు	వస్పరి శంకరయ్య	బీఆర్ఎస్	5 ఏళ్లు
మోత్కూరు	గుర్రం కవితా నరసింహారెడ్డి	కాంగ్రెస్	9.20 నెలలు
యాదగిరిగుట్ట	ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్	కాంగ్రెస్	5 ఏళ్లు
చౌటుప్పల్	వెన్‌రెడ్డి రాజు	కాంగ్రెస్	5 ఏళ్లు
పోచంపల్లి	చిట్టిపోలు విజయలక్ష్మి	బీఆర్ఎస్	5 ఏళ్లు

పట్టణాట్లే... .. ఉంటున్నారు

- పట్టణ ప్రణాళిక విభాగంలో వేధిస్తోన్న సిబ్బంది కొరత
- ఒక్కో ప్రణాళికా అధికారికి రెండు మూడు మునిసిపాలిటీల బాధ్యతలు



చిట్యాల మునిసిపల్ కార్యాలయం

మునిసిపల్ ఆదాయానికి ప్రధాన వనరుల్లో ఒకటైన పట్టణ ప్రణాళిక విభాగానికి ఫుల్ చార్జి అధికారులెవరూ లేరు. దీంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో భవన నిర్మాణాలు గాడి తప్పుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఆ విభాగం ముఖ్యులకు ముడుపులు ఇస్తేనే అనుమతులు వస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. అయితే ఈ వైఖరికి ప్రధాన కారణం ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడమేనని మరికొందరు అంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మునిసిపాలిటీల్లో అక్రమ భవన నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుంటూ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలోనే దుకాణాలు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ భవనానికి సెట్‌బ్యాక్ ఉండాల్సినప్పటికీ సెట్‌బ్యాక్ వదలకుండానే పెద్దఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారు. ఫలితంగా వాహనాదారులకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. పట్టించుకోవాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు దృష్టిసారించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

●6లో..

ప్రవక్త బోధనలు ఆచరించాలి

● ముస్లిం మత గురువుల పిలుపు ● ముగిసిన ఆధ్యాత్మిక సదస్సు



సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రతీ మస్లిం మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరించాలని ముస్లిం మత గురువులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డు ఈద్గా ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ముస్లింల ఆధ్యాత్మిక సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు సందర్భంగా మత గురువులు, మౌలానాలు, మహ్మద్ ప్రవక్త బోధనలు, ఖురాన్ పఠనం వంటి అంశాలపై ప్రసంగించారు. ప్రతీ ముస్లిం మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరించాలని, ఖురాన్‌ను తప్పనిసరిగా చదవాలన్నారు. దువ్వాకు దూరంగా ఉండే యువతలో చైతన్యం తీసుకొచ్చి భక్తి మార్గంవైపు పయనించేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సామూహికంగా నమాజ్ చేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులు, ఉలేమా, మౌలానాలను సన్మానించారు. కార్యక్రమంలో మత గురువులు మౌలానా ఫారూక్, ముఫ్తీ మహ్మద్, ఖాద్రీ సైఫుల్లా, మౌలానా హరూణ్, బాయి సాలీక్ పాల్గొన్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి



సాగర్‌లో లాంచి దిగుతున్న పర్యాటకులు

నాగార్జునసాగర్, జనవరి19(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో ఆదివారం సెలవుదినం కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించేందుకు సాగర్‌కు వచ్చారు. దీంతో సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల, కొత్త వంతెన, విజయ విహార్ తదితర ప్రాంతాలల్లో పర్యాటకుల సందడి నెలకొంది. జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడు లాంచి ట్రిప్పులు నడిపినట్లు అధికారులు తెలిపారు.

క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలి

● డీఎస్పీ రాజశేఖర్‌రాజు



డీఎస్పీ రాజశేఖర్‌రాజును సన్మానిస్తున్న నిర్వాహకులు

మిర్యాలగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో టోర్నీలు దోహదం చేస్తాయని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక క్లియో స్పోర్ట్స్ ఎరీనాలో తెలంగాణ గోల్డ్ కప్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శారీరక, మానసిక ధృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. 15 రోజుల పాటు జరిగే క్రికెట్ సంబురాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ కో ఆర్డినేటర్ కావలి వెంకన్న, బ్యాడ్మింటన్ కోచ్ మారం రామకృష్ణ, క్లియో మేనేజర్ నేతి రాహుల్, నిర్వాహకులు పోతుల నరేందర్, శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ రాజు, జవహర్ నాయక్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

● రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి
● మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



సమావేశాల్లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

నల్లగొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ఈనెల 21న నల్లగొండలో జరిగే రైతు మహాధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ప్రధానంగా రైతులకు తప్పుడు వాగ్దానాలు చేసి అన్యాయం చేసిందన్నారు. రైతు రుణమాఫీ కేవలం 35శాతం మందికి మాత్రమే చేశారని, రైతు భరోసాకు అనేక ఆంక్షలు పెట్టారన్నారు. ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని, రూ.15వేలు ఇస్తేనే కాంగ్రెస్ హామీ నెరవేర్చినట్టు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తోందని, ఈ నెల 21న గడియారం సెంటర్‌లో నిర్వహించే మహాధర్నాకు కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి గడియారం సెంటర్‌లో సభాస్థలిని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, కరీంపాషా, నారబోయిన భిక్షం, లోడంగి గోవర్ధన్, బోనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, మారగోని గణేష్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి : రవీంద్రకుమార్

(ఆంధ్రజ్యోతి, దేవరకొండ): నల్లగొండలో ఈ నెల 21న నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా ఎగొట్టేలా రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలు మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ 21న నల్లగొండలో రైతు మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని చెప్పారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లా ప్రవీణ్ రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, పార్టీ నాయకులు రాజినేని వెంకటేశ్వరరావు, లోక్యానాయక్, ముత్యపురావు, కేసాని లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ ఆస్పత్రిలో

పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు

ఎస్ఐతో పాటు నలుగురు కానిస్టేబుళ్లతో భద్రత

దేవరకొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటుచేస్తున్నట్టు సీఐ నర్సింహులు ఆదివారం తెలిపారు. ఇటీవల ఆస్పత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేయగా, రాత్రివేళలో కొందరు ఆకతాయిలు మద్యం తాగి రోగులు, తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వైద్యులు దృష్టికి తెచ్చారు. దీంతో ఆస్పత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కలెక్టర్ త్రిపాఠి ఎస్పీ శరత్‌చంద్రపవార్ దృష్టికి తీసుకెళ్లగా, దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఎస్ఐ, నలుగురు కానిస్టేబుళ్లతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. ఎవరైనా మద్యం తాగి ఆస్పత్రికి వచ్చి హంగామా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు. కాగా, దేవరకొండ ఆస్పత్రిలో ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయడంపై వైద్యులు, సిబ్బందితోపాటు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు కృషి

ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సరోత్తంరెడ్డి

నల్లగొండటౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా కృషి చేయనున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్ నిబంధనలు తెప్పించి జీహెచ్‌ఎం, ఆ పై స్థాయిలో ఉన్న మండల విద్యాధికారి, డైట్ లెక్చరర్ జూనియర్ లెక్చరర్ ఉన్నత స్థాయి పదోన్నతులు అర్హత కలిగిన ఉపాధ్యాయులందరికీ వచ్చేలా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా తపస్ ప్రయత్నం చేస్తోందని అన్నారు. గత ఎన్నికల్లో సీపీఎస్ పేరుతో గెలిచిన అభ్యర్థులు ఈ ఆరేళ్లలో దాని రద్దు కోసం చేసిన ప్రయత్నాలు శూన్యమని అన్నారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, ఉపాధ్యాయులకు రావాల్సిన జీపీఎఫ్, పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఓడీలను అనుభవిస్తూ ఉపాధ్యాయ సంక్షేమాన్ని విస్మరించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో టీపీటీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇరుగు శ్రీరామ్, బత్తిని భాస్కర్‌గౌడ్, రాష్ట్ర సహాధ్యక్షుడు అలుగుపల్లి పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

నాణ్యత, మన్నికకు మారుపేరుగా నిలవాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ● చైర్మన్ కిరణ్‌కుమార్‌తో కలిసి లలితా జ్యూవెల్లరీ షోరూం ప్రారంభం





లలిత జ్యూవెల్లరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ కిరణ్‌కుమార్

మిర్యాలగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): నాణ్యతకు, మన్నికకు, లలితా షోరూం బంగారు నగల మారుపేరుగా నిలవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో లలితా జ్యూవెల్లరీ షోరూంను చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్, డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు వివాహాది శుభకార్యాలకు విన్నూత డిజైన్‌లు, మన్నికైన నగలు, వజ్రాభరణాలకోసం సుదూర ప్రాంతానికి తరలివెళ్లాల్సిన పనిలేకుండా లలితా షోరూం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇతర షోరూమ్‌లలో కన్నా తక్కువ ధరకే నగలు ఇవ్వాలనే సదుద్దేశ్యంతో యాజమాన్యం షోరూంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 40 ఏళ్లుగా దక్షిణ భారతదేశంలో సేవలందిస్తూ మంచి గుర్తింపును తెచ్చుకుందన్నారు.

తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలు: కిరణ్‌కుమార్

తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను వినియోగదారులకు అందించాలనేదే లలితా జ్యూవెల్లరీ ప్రధాన ఉద్దేశమని షోరూం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు షోరూం ప్రారంభం సందర్భంగా కొన్ని ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా బంగారు నగలపై 2శాతం, వజ్రాభరణాలకు క్యారెట్‌కు రూ.6000 తగ్గింపు ఇస్తోందన్నారు. 11 నెలల ఫ్రీ అండ్ ఫ్లెక్సీ పథకం ద్వారా వాయిదాల పథకంలో చేరి లబ్దిపొందవచ్చునన్నారు. ఫ్రీ బుకింగ్ స్కీమ్ ద్వారా పాత నగలు ఇచ్చి 11నెలలకు కొత్త నగలు పొందవచ్చునన్నారు. మార్కెట్ కంటే తక్కువ తరుగులో బంగారు నగలు అందజేస్తామన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అన్ని వజ్రాభరణాలను ఈ-ఎఫ్ కలర్‌గ్రేడ్, వీవీఎస్ క్లారిటీతో ఉంటాయన్నారు. పేద కుటుంబంలో పుట్టిన తనకు సామాన్యుల కష్టాలు తెలుసునని, అందుకే వారికి సరైన ధరలో సరైన నగలు అందించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఇతర షోరూం ధరలతో పోల్చి చూసి వినియోగదారులు లలితా జ్యూవెల్లర్స్‌లో నగలు కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఎలియాస్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు రాత పరీక్ష

నాగార్జునసాగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని మహాత్మా జ్యోతిబా రావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఆదివారం ఎన్‌సీసీ క్యాడెట్లకు ఏ సర్టిఫికెట్ కోసం రాత పరీక్షను నిర్వహించారు. నల్లగొండలో ఉన్న 12వ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ విభాగం నుంచి ఈ పరీక్షను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ పరీక్షకు పైలాన్ కాలనీలో ఉన్న డీఏవీ ఉన్నత పాఠశాల, హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాల, చలకుర్తి నవోదయ విద్యాలయం నుంచి మొత్తం 155 మంది విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పరీక్షను నిర్వహించచడానికి 12వ బెటాలియన్ నుంచి సుబేదార్ చామ్‌కౌర్, హవల్దార్ రాజు, ఏఎన్‌వో ఫణీంద్ర, సీటీఓఎస్‌లు వెంకటేష్, గణేష్, సింహాచలం, శ్రీవల్లిల ఉన్నారు.

విశ్వ బ్రాహ్మణులు ఐకమత్యంగా ఉండాలి



బ్రహ్మచారిని సన్మానిస్తున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

చింతపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): విశ్వబ్రాహ్మణులందరూ ఐకమత్యంగా ఉండాలని మాజీ స్పీకర్ మధుసూదనాచారి సూచించారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణుల సంఘం కార్యవర్గ సమావేశంలో వెంకటేశ్వరనగర్‌కు చెందిన ముంజంపల్లి బ్రహ్మచారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మచారి చిత్రకళపై ఆసక్తి పెంచుకొని ఇత్తడి, రాగి విగ్రహాలతో పాటు, ఆలయ ధ్వజస్తంభాలు, శిఖర కలశాలు, మకరతోరణాలు, తదితర వస్తువుల తయారు చేయడంలో ఆయన కృషి అమోఘమన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్‌చారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణామాచారి, కార్యవర్గ సభ్యులు, ముంజంపల్లి మోహనాచారి, ముంజంపల్లి మణి, శివ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలే సీపీఎం ఎజెండా



సీపీఎం మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కొండేటి శ్రీను, నాయకులు

నిడమనూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఉద్యమాలే ఎజెండాగా సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మహాసభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాల గురించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. మహాసభల తొలిరోజు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొమాండ్ల గురవయ్య, వింజమూరి శివ, కుంచం శేఖర్, బొడ్డు లింగయ్య, ఎల్లయ్య, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం



ఫైలాన్‌కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానాను పరిశీలిస్తున్న కౌన్సిలర్ రమేష్‌జీ, బీఆర్ఎస్ నాయకులు చంద్రమౌళినాయక్, శేఖరాచారి

నాగార్జునసాగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రజలు వైద్య సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించడం లేదని బీఆర్ఎస్ కౌన్సిలర్ రమేష్‌జీ అన్నారు. ఫైలాన్ కాలనీలోని బస్తీ దవాఖానాను ఆదివారం ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ (నందికొండ) మునిసిపాలిటీలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూ.13 లక్షల వ్యయంతో ఫైలాన్ కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానా ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన ఆస్పత్రిని ప్రారంభించకపోవడంతో అందులో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, తలుపులు చోరీకి గురయ్యాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా నేటికి వరకు బస్తీ దవాఖానా ప్రారంభించలేదని విమర్శించారు. ఈ విషయమై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినా పట్టించుకోలేదని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చంద్రమౌళినాయక్, శేఖరాచారి, లక్ష్మణ్ నాయక్, సైదులు, వీరయ్య, మన్సూర్, రాజు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న పాండురంగారెడ్డి

పెద్దవూర, జనవరి 19:(ఆంధ్రజ్యోతి): మండలంలోని తంగేళ్లతండా, సుద్దబావితండా గ్రామాల క్రీడాకారులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, చామల మధుసూదన్‌రెడ్డి, జినకల యాదయ్య, బనావత్ శ్రీను నాయక్, శ్రీధర్, వంశీ, గిరీంధర్, సింహాద్రి, జైరాం, దత్తు, రంగస్వామి, సాయి చరణ్, సాయి, చందులాల్, పాండు, అఖిల్, రాజశేఖర్, సురేష్, చంద్రు, శరత్, శివ, వెంకటేష్, విజయ్, వినోద్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితుడికి మొబైల్ అప్పగింత



మొబైల్ ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్ఐ సంపత్

నాగార్జునసాగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఫైలాన్‌కాలనీకి చెందిన విశ్రాంత నాట్కో ఉద్యోగి శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి హిల్‌కాలనీ విజయవిహార్‌కు వచ్చి వెళ్లే క్రమంలో మొబైల్ ఫోన్‌ను ఆదివారం పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ సంపత్ కానిస్టేబుల్ సతీష్‌రెడ్డితో కలిసి సాంకేతికత సహాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేశాడు. వెంటనే మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి తమ మొబైల్ ఫోన్‌ను తనకు అప్పగించినందుకు పోలీస్ సిబ్బందికి బాధితుడు శ్రీను కృతజ్ఞతలు తెలిపాడు.

నిలిచిన ఆస్పత్రి భవన నిర్మాణం

● ఆరునెలలుగా స్తంభించిన పనులు ● నిధుల మంజూరులో జాప్యమే కారణం ● గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్న రోగులు



ఏరియా ఆస్పత్రిలో అసంపూర్తిగా నిలిచిన అదనపు గదుల నిర్మాణ భవనం

మిర్యాలగూడ అర్బన్, 19 (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని వందపడకలతో విస్తరించి జిల్లా ఆస్పత్రి హోదా కల్పించేందుకు వైద్యారోగ్యశాఖ చర్యలు చేపట్టింది. అందుకు అనుగుణంగా అత్యాధునిక వైద్య పరికరాలను సైతం సమకూర్చింది. అదనపు భవన నిర్మాణ కోసం రూ. 16కోట్ల నిధులు సైతం మంజూరు చేసింది. దీంతో అప్పటి వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఏరియా ఆస్పత్రి ఆవరణలో అదనపు భవన నిర్మాణ పనులను గతేడాది ఫిబ్రవరిలో శంకుస్థాపన చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తిచేసి కాంట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించారు. దీంతో నిర్మాణ పనులను వేగంగా మొదలు పెట్టారు. ఆరునెలల వ్యవధిలోనే రెండంతస్థుల భవన పనులు స్లాబ్ లెవల్‌కు పూర్తయ్యాయి. అయితే సాధారణ ఎన్నికల తరువాత ప్రభుత్వం మారడంతో భవన నిర్మాణ పనులకు నిధుల కొరత పట్టింది. కొద్దినెలలుగా భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు.

మెరుగుపడని ఆధునిక వైద్యసేవలు

అంతర్రాష్ట్ర జిల్లా ప్రధాన రహదారులకు అత్యంత చేరువలో ఉన్న మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి రోడ్డు ప్రమాద క్షత గాత్రులతోపాటు సీజనల్ వ్యాధిగ్రస్తులు, దీర్ఘకాలిక రోగుల తాకిడి అధికంగానే ఉంటుంది. గదుల కొరతతో గర్భిణులకు ఉపయోగపడే టిఫా స్కానింగ్, ఎంఆర్ఐ. సిటీస్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి వైద్యసేవలు మెరుగుపడడం లేదు. దీంతో ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. సీజనల్ వ్యాధులు విస్తరించిన సందర్భాల్లో ఇన్ పేషంట్‌వార్డుల్లో రోగులను చేర్చుకునేందుకు గదుల కొరత ఏర్పడుతోంది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పడ్డ అసౌకర్య పరిస్థితులు ప్రైవేటు ఆస్పత్రులకు వరంగా మారుతోంది. దీంతో స్థానిక ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు రోగుల అవసరాలను బట్టి వైద్యబిల్లులు గుంజుతున్నారు. సాధారణ కాన్పులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో ఏరియా ఆస్పత్రిలోని ప్రసూతి వార్డుకు గర్భిణుల తాకిడి పెరుగుతోంది. పురుడుపోసే సందర్భాల్లో ఆస్పత్రిలో గదుల కొరత ఏర్పడితే నల్లగొండ జిల్లా కేంద్రాసుపత్రికి రిఫర్ చేస్తుండడంతో ప్రసవాల సంఖ్య సాధారణ స్థాయికి మించి పెరగడం లేదు. వంద పడకల గదులతో కొత్తగా నిర్మిస్తున్న భవనం అందుబాటులోకి తెస్తే 200 పడక గదులతో పెద్దా సుపత్రి వైద్యసేవలు మెరుగుపడి సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యం సులువుగా లభించే అవకాశం ఉంటుంది.

ఏడాది కాలంగా నిధుల జాడలేదు

ఏరియా ఆస్పత్రి అదనపు భవన నిర్మాణ పనులు మొదలైన ఏడు నెలల వ్యవధిలో భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరువయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అరకొర నిధులు మంజూరు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఏడాది కాలంగా నిధుల విడుదలపై అంతగా శ్రద్ధ చూపకపోవడంతో ఇక తమ వల్ల కాదన్నట్లుగా కాంట్రాక్ట్‌సంస్థ నిర్మాణ పనులను ఎక్కడికక్కడే నిలిపి వేసింది.

అదనపు గదుల నిర్మాణ పనులకు అవసరమైన నిధులు విడుదల చేసి వైద్యసేవల్లో మార్పులు తీసుకు రావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే వైద్యసేవలు విస్తరింపజేయడంతో వైద్య విద్య ను అభ్యసించిన నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గదుల కొరత అధికమవుతోంది



సీజనల్ వ్యాధులు ప్రబలే సందర్భాల్లో గదుల కొరత అధికమవుతోంది. కొన్ని సందర్భాల్లో ఒకే బెడ్‌పై ఇద్దరు పేషెంట్లను ఉంచి చికిత్స అందించాల్సి వస్తోంది. డివిజన్ పరిధిలోని పలుమండలాల నుంచి ప్రసూతి కోసం వచ్చే గర్భిణులకు గదుల కొరతతో పురుడు పోయలేకపోతున్నాం. అదనపు గదులు అందుబాట్లోకి తేస్తే వైద్యులతోపాటు నర్సుల సంఖ్య పెరగడమేగాక అధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఆస్పత్రిలో ప్రస్తుత పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. త్వరలో నిధులు మంజూరై పనులు వేగంగా పూర్తవు తాయని ఆశిస్తున్నాం. - డాక్టర్ శ్రీనివాస్ సమరద్, సూపరింటెండెంట్

ABC సమాచారం

నేడు ఎమ్మెల్యే పర్యటన

చింతపల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్‌లో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు హాజరు కానున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ ఆదివారం తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపటి నుంచి గుట్టు పీర్ల దర్గా ఉర్సు

చింతపల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలేపల్లిరాంనగర్ గట్టుపీర్ల దర్గాలో 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వాహకుడు పడకంటి జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో వివిధ రకాల విద్యుత్ దీపాలు వెలిగించి, డోజర్‌తో గుట్టపై వెళ్లే రహదారిని చదను చేశారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఉర్సు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకుడు తెలిపారు.

కార్యకర్తలు బీజేపీ బలోపేతానికి పనిచేయాలి

మాడ్గులపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతం కోసం కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు జాన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో నరసింహ, వెంకట్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలం శేరిపల్లి, దుబ్బతండా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, పెండ్లిపాకల ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్‌ఖాన్, మారుపాకల అరుణసురేష్‌గౌడ్, రమావత్ తుల్సానాయక్, శంకర్‌నాయక్, పాపనాయక్ పాల్గొన్నారు.

అంతర్ జిల్లా రాష్ట్ర సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక 22న

నాగార్జునసాగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా రాష్ట్ర సీనియర్ పురుషుల కబడ్డీ జట్టును ఈ నెల 22వ తేదీన బుధవారం ఎంపిక చేయనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, కర్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలు నల్లగొండ జిల్లా పాల్వాయి గ్రామంలో మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు 85 కిలోలలోపు బరువు ఉండాలన్నారు. క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పక తమ వెంట తీసుకోచ్చుకోవాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి నెల 1వ నుంచి 4వ తేదీ వరకు ఆదిలాబాద్‌లో జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

త్రిపురారం జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఏరా ఎలాగున్నావ్.. ఎన్నాళ్లయిందో మిమ్మల్ని చూసి... ఇంట్లో అందరూ బాగున్నారా... అంటూ మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు ఒకరినొకరు పలకరించుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కరచాలనాలు, కౌగిలింతలతో తమ కలయికతో చిన్నప్పటి అనుభవాలతో మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్‌లో 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సుమారు 58మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సరదాగా గడిపారు. అనంతరం పాఠశాలలో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కలిమెల నాగయ్య, నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఎస్కే జానీమియా, ఎండీ జాఫర్, సాగర్‌రావు, సూర్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు అప్పటి విద్యార్థులు తుటిపల్లి తిరుపతయ్య, బండి వెంకటేశ్వర్లు, మట్టయ్య, శ్రీనివాస్‌చారి, కె. ప్రమీల, బి కృష్ణవేణి, వాసంతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విజయమేరి పాఠశాలలో 2000-2001 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాద్, నాగయ్య, మల్లిఖార్జున్, కొండల్, జీవన్‌సింగ్, ఉపాధ్యాయులు వరదారెడ్డి, జాజిరెడ్డి, అంజయ్య, జోసెఫ్, నర్సిరెడ్డి, రజిని, వసంత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణులకు కంటి సమస్యలను పరిష్కరించడంతో పాటు పేదల జీవితాల్లో కంటి వెలుగులు నింపాలన్న సంకల్పంతో కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మునుగోడు నియోజవకర్గంలో అధిక సంఖ్యలో ప్రజలు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు కంటి సమస్య ను దూరంచేయాలన్న ఉద్దేశ్యంతో కంటి వైద్యశిబిరాలను నిర్వహించేందు కు శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మునిసిపాలిటీల్లో విడతల వారీగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్న ట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా రవాణా, భోజనం సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. నిర్దేశించిన ప్రకారం వెయ్యి మందికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయగా రెట్టింపు సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పరీక్షలు చేయించుకున్న వారిలో కంటి ఆపరేషన్ అవసరమైన వారిని వెం టనే ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. కళ్ల జోళ్లు, మం దులు అవసరమైన వారికి వారంలోగా ఇంటికి నేరుగా పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ నరేందర్, సీఐ వెంకటయ్య, మునుగోడు, చండూరు, గట్టుప్పల్ ఎస్ఐలు ఇరుగు రవి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, టీపీసీసీ నాయకుడు నారబోయిన రవిముదిరాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, సైదులు, నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, పాశం సురేందర్‌రెడ్డి, బూడిద లింగయ్యయాదవ్, వట్టికోటి శేఖర్, దోటి వెంకటేష్, జిట్టగోని యాదగిరి, జంగిలి నాగరాజు, చెరుపల్లి పాల్గొన్నారు.

మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా సాయిశశాంక్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎం. సాయి శశాంక్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని టీఎన్జీవోస్ భవనం లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో టీఎన్జీవోస్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎం. సాయి శశాంక్‌రెడ్డి, కార్యదర్శి మిర్యాల వెంకటపతి, కోశాధికారి ఎండీ. ముబీన్ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షురాలిగా జె.అనురాధ ఎన్నికయ్యారు. సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జె. శేఖర్‌రెడ్డి, కోశాధికారి మేడి జయరావు, అర్బన్ అ ధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, కొండమల్లేపల్లి అధ్యక్షుడు కె.ప్రదీప్, భాస్కర్, దుర్గయ్య, మెడికల్ హెల్త్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి

● అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొండల్‌యాదవ్

నాంపల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జనాభా పరంగా అధిక శాతం ఉన్న యాదవులు రాజకీయంగా ఎదగాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల కొండల్‌యాదవ్ అన్నారు. మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన యాదవ మహాసభ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పిస్తూ యాదవులు రాజకీయంగా ఎదగడానికి సహకరించాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన యాదవులను ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రత్యేక పథకాలు అమలుచేయాలని ఆయన కోరారు. యాదవులు అన్నిరంగాల్లో రాణించి పేదలను ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో సంఘం నాయకులు సొమ్మనబోయిన సుధాకర్‌యాదవ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల కొండల్ యాదవ్, నేతాళ్ల ఆంజనేయులు, అబ్బనబోయిన ఏడుకొండలు, నేతాళ్ల కొండల్‌యాదవ్, అబ్బనబోయిన చందుయాదవ్, బట్టు జగన్‌యాదవ్, పంగ రాంమోహన్‌యాదవ్, బెల్లి సత్తయ్య, రామస్వామి యాదవ్, రామాంజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుర్రంపోడు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్న కారణంగా గుర్రంపోడు మండలంలో సోమవారం, మంగళవారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రంపోడు, పోచంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు 3ఫేస్ కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు సింగిల్ ఫేస్ కరెంటు సప్లయి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొప్పోలు, పిట్టలగూడెంలో సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 5 గంటల వరకు సింగిల్ ఫేస్ సప్లయి చేయబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సివిల్స్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడా పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 24వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంపిక పోటీలకు ఈ నెల 21వ తేదీలోగా మేకల అభినవ్ స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగులు రిపోర్టు చేయాలని డీవైఎస్‌వో కుంభం నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, ఖోఖో, యోగా, చెస్, క్యారం, హాకీ, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, రెజ్లింగ్ వంటి క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9440072854 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

టీయూడబ్ల్యూజే 143 జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మీకాంత్

నల్లగొండ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): టీయూడబ్ల్యూజే 143 జిల్లా ఉపాధ్యక్షుడిగా పొలగోని లక్ష్మీకాంత్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయడంతో పాటు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంప్రసాద్, శివ, సల్వాది జానీ, దండెంపల్లి రవికుమార్, కోడి రాములు, ఇంద్రసేనారెడ్డి, అశోక్, బాబు, వెంకట్, వెంకటేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'రైతు భరోసా' సర్వే

మర్రిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండలంలో రైతుభరోసా సర్వే కొనసాగుతుందని తహసీల్దార్ బక్క శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయ న విలేకరులతో మాట్లాడారు. కమ్మగూడ, లెంకపల్లి, తిరుగండ్లపల్లి, రాజుపేట తండా గ్రామాల్లో సిబ్బంది పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌నాయక్, ఏవో హేమలత తదితరులు ఉన్నారు.